ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పెద్దపల్లి
జిల్లా వార్తలు
5★
శనివారం 10 ఫిబ్రవరి 2024



ఆన్‌లైన్ నమోదులో తప్పులు లేకుండా చూడాలి : జడ్పీ సీఈవో 8లో..

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి 8లో..



లాభాలబాటలో ఆర్‌ఎఫ్‌సీఎల్

- డిసెంబర్ నాటికి రూ.300కోట్ల లాభాలు
- ఇప్పటికే 9.8లక్షల టన్నుల యూరియా ఉత్పత్తి
- సీజన్ కావడంతో రాష్ట్రంలో డిమాండ్

కోల్‌సిటీ, ఫిబ్రవరి 9: రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్(ఆర్‌ఎఫ్‌సీఎల్)కు లాభాల పంట పండుతోంది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన ఈ కర్మాగారం సాంకేతిక అవరోధాలు దాటి విజయవంతంగా యూరియా ఉత్పత్తి సాధిస్తోంది. డిసెంబరు 31 మూడో త్రైమాసికం ముగిసేనాటికే సుమారు రూ.300కోట్ల లాభాలను ఆర్జించింది. రూ.3523కోట్ల వ్యాపారంతో రూ.300కోట్ల నికర లాభాలను సాధించింది. ఆర్‌ఎఫ్‌సీఎల్‌లో 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.4,586 కోట్ల వ్యాపారంతో రూ.8.53కోట్లు మాత్రమే లాభాలు సాధించింది. ఈ ఆర్థిక సంవత్సరం సాంకేతిక అవరోధాలు, బ్రేక్ డౌన్‌లను అధిగమిస్తూ లాభాల బాటలో పయనిస్తోంది. సెప్టెంబర్ నాటికి 2488కోట్ల వ్యాపారంతో రూ.186.53కోట్ల లాభాలను ఆర్జించిన ఆర్‌ఎఫ్‌సీఎల్ డిసెంబర్ నాటికి రూ.300కోట్ల లాభాలను ఆర్జించింది. ఆర్‌ఎఫ్ సీఎల్ గత ఏడాది నుంచే ఆర్థిక సంస్థలకు షార్ట్‌టర్మ్, వర్కింగ్ క్యాపిటల్, ప్రాజెక్టు క్యాపిటల్ రుణాల వాయిదాలను చెల్లిస్తోంది. ఈఏడాది రూ.400కోట్లకు పైగా లాభాలు వస్తాయని అంచనాతో ఉంది.

● తెలంగాణకే 4లక్షల టన్నులు

ఆర్‌ఎఫ్‌సీఎల్‌లో ఈ ఆర్థిక సంవత్సరం అడపదడప సాంకేతిక అవరోధాలు ఎదురవు తున్నా ఉత్పత్తి మాత్రం ఆశించన మేర జరుగుతోంది. 12లక్షల వార్షిక ఉత్పత్తి లక్ష్యానికి గాను ఇప్పటివరకు 9.8లక్షల టన్నుల ఉత్పత్తి జరిగింది. ఇందులో నుంచి రాష్ట్రానికే సుమారు 4లక్షల టన్నులు సరఫరా చేశారు. వేసంగి సీజన్‌లో యూరియా డిమాండ్ ఎక్కువగా ఉండ డంతో రాష్ట్ర ప్రభుత్వం నుంచి యూరియా సరఫరా కోసం ఆర్‌ఎఫ్ సీఎల్‌పై ఒత్తిడి పెరుగుతోంది. రాష్ట్రంలో ప్రస్తుతం 4.5లక్షల టన్నుల యూరియా నిల్వ ఉండగా ఆర్‌ఎఫ్‌సీ ఎల్ యూరియానే 70వేల టన్నులు ఉంది. మార్చి 15నాటికి సీజన్ ముగియనున్నది. అప్పటివరకు నిరా టంకంగా యూరియా సరఫరా చేయా లని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంటోంది. ఈ మాసంలో ఇప్పటివరకు 30వేల టన్నుల యూ రియా ఉత్పత్తి జరిగితే 23వేల టన్నులు రాష్ట్రానికే ఇచ్చారు. ఎనిమిది రోజుల్లో ఏడు రేకుల ద్వారా 21వేల టన్నులు, రోడ్డు మార్గం ద్వారా 2వేల టన్నుల యూరియా వివిధ జిల్లాలకు సరఫరా చేశారు.

● గ్యాస్ వినియోగం, ధరలు తగ్గడమే లాభాలకు కారణం

ఆర్‌ఎఫ్‌సీఎల్‌లో రోజుకు 2ఎంఎంబీటీయూల గ్యాస్‌ను గెయిల్ సరఫరా చేస్తోంది. గతంలో గ్యాస్ బిల్లులకే రూ.400 నుంచి రూ.450కోట్లు చెల్లించేవారు. హీట్ ఎక్ఛేం జర్స్ వైఫల్యాలతో 8 నుంచి 10గిగా క్యాలరీల గ్యాస్ వినియోగం జరిగింది. ఇప్పుడు హీట్ ఎక్ఛేంజర్స్ మార్చడంతో ప్రాజెక్టు పని తీరు మెరుగుపడింది. దేశంలోనే అత్యంత నైపుణ్యకరంగా 4.5గిగా క్యాలరీల గ్యాస్ వినియోగం మాత్రమే జరుగుతోంది. దీనికి తోడు అంతర్జాతీయంగా గ్యాస్ ధరలు తగ్గడం, కేంద్ర ప్రభుత్వం పునరుద్ధరణ జరిగిన ఎరువుల కర్మాగారాలకు న్యూఇండస్ట్రియల్ పాలసీ రాయితీలు ఇవ్వడంతో దీని ప్రభావం ఉత్పత్తి వ్యయంపై పడుతుంది. సగటున గ్యాస్‌కు చెల్లించే బిల్లు నెలకు రూ.70కోట్లు తగ్గి రూ.350కోట్లే చెల్లిస్తున్నారు. ప్రస్తుతానికి ఆర్‌ఎఫ్‌సీఎల్ గెయిల్‌కు ఎలాంటి గ్యాస్ బకాయిలు లేవంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.

సిజేరియన్ ఆపరేషన్లు తగ్గించాలి

- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ - ప్రభుత్వ, ప్రైవేటు వైద్యాధికారులతో సమీక్ష



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

పెద్దపల్లిటౌన్, ఫిబ్రవరి 9: జిల్లాలో సిజేరియన్ ఆపరేషన్లు తగ్గించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ వైద్యులను కోరారు. శుక్రవారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కలెక్టరేట్‌లో సిజేరియన్ ఆపరేషన్ల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ గైనకాలజిస్ట్ వైద్య అధికారులతో సమీక్షించారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో సిజేరియన్ ఆపరేషన్లు అధికంగా జరుగుతున్నాయని, దీనికి గల కారణాలు, నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ డాక్టర్లతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గతంలో అధికంగా సాధారణ ప్రసవాలు జరిగేవని, ప్రస్తుత కాలంలో అత్యధికంగా సిజేరియన్ ఆపరేషన్లు జరుగుతున్నాయని, వీటి వల్ల తల్లి, బిడ్డ ఇద్దరు నష్టపోతున్నారన్నారు. వీటిని నివారించేందుకు ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు, వైద్య శాఖ అధికారులు సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. సాధారణ ప్రసవాల వల్ల కలిగే లాభాలు, సిజేరియన్ ఆపరేషన్‌లతో వచ్చే నష్టాలపై ప్రైవేట్ ప్రముఖ గైనకాలజిస్టులు చిన్న వీడియోలు రూపొందించాలని, వాటిని వాట్సాప్, ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో సాధారణ ప్రసవాలు, సిజేరియన్ ఆపరేషన్లకు గల వ్యత్యాసాలను వివరిస్తూ రెగ్యులర్‌గా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, వీటికి ప్రముఖ గైనకాలజిస్టులు ముఖ్య అతిథులుగా హాజరై మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. సిజేరియన్ ఆపరేషన్లు తగ్గించేందుకు జిల్లాలో స్వల్పకాలిక, దీర్ఘకాలిక వ్యూహాలతో ముందుకు వెళ్లాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు, ఇతర సిబ్బంది ఒకేతాటిపై ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ అనవసరపు సిజేరియన్ ఆపరేషన్లు ఇకపై చేయవద్దన్నారు. అనవసరపు ఒత్తిడులకు లోను కావద్దని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఇకపై ముహూర్తపు ఆపరేషన్లు, గర్భిణీ తల్లిదండ్రులు, భర్త ఒత్తిడితో చేసే సిజేరియన్ ఆపరేషన్లు నియంత్రించాలని, రోగి పరిస్థితికి అనుగుణంగా మాత్రమే ఆపరేషన్లు చేయాలన్నారు. మొదటి కాన్పు గర్భిణులకు సాధారణ ప్రసవం జరిగే విధంగా వారికి చేయాల్సిన వ్యాయామాలపై అవగాహన కలిcంచాలని, సాధారణ ప్రసవాల వల్ల కలిగే లాభాలను ముందు నుంచే వివరించాలన్నారు. శారీరకంగా బలహీనంగా ఉండటం, అత్యధికంగా ఊబకాయంతో బాధపడటం, అనీమియా వల్ల రక్త హీనత ఉండటం కూడా సిజేరియన్ ఆపరేషన్లు పెరగడానికి కారణాలని, ప్రస్తుత సమాజంలో అధికంగా శారీరక శ్రమ తగ్గుతుందని, వీటివల్ల వచ్చే అనర్థాలలో సాధారణ ప్రసవం చేసుకునేందుకు శక్తి లేకపోవడం కూడా ఒక కారణమని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ఆడపిల్లలకు చిన్నతనం నుంచి పోషకలోపం నివారణకు పటిష్ట చర్యలు చేపడుతున్నామని, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో పౌష్టికాహారం అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, విద్యార్థులందరూ శారీరకంగా దృఢంగా తయారయ్యేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, అనీమియా నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్, ప్రభుత్వ, ప్రైవేట్ గైనకాలజిస్ట్ లు, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి పార్లమెంట్ బరిలో 'కొప్పుల'

- బీఆర్ఎస్ నుంచి పోటీకి రంగం సిద్ధం - అధినేత కేసీఆర్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారం

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను బరిలో నిలపాలని పార్టీ అధినేత కేసీఆర్ భావిస్తున్నారని సమాచారం. ఈ మేరకు రంగం సిద్ధం చేసుకోవాలని ఆయన గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారని ప్రచారం జరుగుతున్నది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడినా, గెలిచినా పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయాల్సి ఉంటుందని ఏడాది క్రితం నుంచే కేసీఆర్ ఈశ్వర్‌ను మానసికంగా సంసిద్ధం చేశారని తెలుస్తున్నది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని ఏడుస్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులందరు ఓటమి చెందగా, కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేసిన విషయం తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన నాటి నుంచే పార్లమెంట్ ఎన్నికల్లో ఈసారి సిట్టింగ్ ఎంపీ బొర్లకుంట వెంకటేశ్ నేతను కాదని, మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్‌ను గానీ, బాల్క సుమన్ గానీ పోటీలో నిలుపుతారనే ప్రచారం జరుగుతున్నది. సిట్టింగ్ ఎంపీ ప్రజలకు అందుబాటులో లేరని, ఆయనపై ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని పార్టీ చేపట్టిన సర్వేల్లో తేలడంతో కొప్పుల ఈశ్వర్, బాల్క సుమన్ పేర్లు తెర మీదకు వచ్చాయి. ఎలాగైనా తనకు టికెట్ ఇవ్వరని భావించిన ఎంపీ వెంకటేశ్ నేత మొదట బీజేపీ టికెట్ కోసం ప్రయత్నాలు చేశారు. టికెట్ ఇచ్చేందుకు వాళ్ల అంగీకరిస్తే బీజేపీలో చేరేందుకు సిద్ధమైనట్లు ప్రచారం జరిగింది. అనూహ్యంగా ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరి సంచలనం సృష్టించారు. అయితే ఆయనకు ఆ పార్టీ టికెట్ ఇస్తుందా, లేదా వేచిచూడాల్సిందే. బీఆర్ఎస్ నుంచి కొప్పుల ఈశ్వర్‌కు గానీ, బాల్క సుమన్‌కు గానీ టికెట్ వస్తుందని పార్టీలో చర్చ జరుగుతున్నది. బాల్క సుమన్ 2014లో పెద్దపల్లి ఎంపీగా గెలుపొందగా, ఆ ఐదేళ్లలో ఆయన నియోజకవర్గ అభివృద్ధి గురించి పెద్దగా పట్టించుకోకపోవడంతో పాటు ప్రజలకు దూరంగానే ఉన్నారు. ఎంపీకంటే ఎమ్మెల్యేగా ఉండడమే బెటర్ అనుకున్న ఆయన చెన్నూర్ నుంచి పోటీ చేసి గెలుపొందారు. ఈ నేపథ్యంలో కొప్పుల ఈశ్వర్‌కు టిక్కెట్ ఇస్తేనే, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులకు గట్టి పోటినిస్తారని పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిప్రాయపడుతూ వస్తున్నారు.

● సింగరేణి కార్మికులతో సత్సంబంధాలు..

కొప్పుల ఈశ్వర్ సింగరేణి కార్మికులతో సత్సంబంధాలు కలిగి ఉండడమే గాకుండా మూడున్నర దశాబ్దాల నుంచి రాజకీయాల్లో ప్రజలతో మమేకమై ఉన్నందున ఆయన అభ్యర్థిత్వంపై అధినేత కేసీఆర్ మొగ్గు చూపుతున్నారని తెలిసింది. పార్టీ శ్రేణులు సైతం ఆయనకే టికెట్ వస్తుందని బలంగా నమ్ముతున్నారు. సింగరేణి కార్మికుడిగా పనిచేసిన కొప్పుల ఈశ్వర్ తెలుగుదేశం పార్టీ ద్వారా రాజకీయ అరంగేట్రం చేశారు. 1994లో టీడీపీ అభ్యర్థిగా నాటి మేడారం నియోజకవర్గం నుంచి పోటీ చేసి టీడీపీ రెబల్ అభ్యర్థిగా పోటీ చేసిన మాలెం మల్లేశం చేతిలో ఓటమి చెందారు. 1999లో టీడీపీ టిక్కెట్ మాతంగి నర్సయ్యకు దక్కింది. 2001లో టీఆర్ఎస్ ఏర్పాటు కావడంతో కొప్పుల ఈశ్వర్ ఆ పార్టీలో చేరి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. 2004లో జరిగిన ఎన్నికల్లో ఆయన తొలిసారిగా మేడారం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2008 ఉపఎన్నికల్లో కూడా గెలిచారు. నియోజకవర్గాల పునర్విభజన అనంతరం 2009లో ఆయన ధర్మపురి నియోజకవర్గం నుంచి పోటీచేసి గెలుపొందారు. ఆ తర్వాత 2010 ఉపఎన్నికల్లో, తెలంగాణ ఏర్పడిన తర్వాత జరిగిన 2014, 2018లో ఎన్నికల్లో కూడా గెలుపొందారు. 2004 నుంచి వరుస విజయాలతో విజయం సాధిస్తూ వచ్చారు. 2014లో ప్రభుత్వ విప్‌గా. 2018 నుంచి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రిగా ఆయన పని చేశారు. రెండు మాసాల క్రితం జరిగిన ఎన్నికల్లో ఆయన ఓటమిచెందారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారం కోల్పోవడంతో పార్లమెంట్ ఎన్నికల్లో సత్తాచాటాలని కసరత్తు చేస్తున్నది. పెద్దపల్లి నుంచి ఈశ్వర్‌కు టికెట్ దాదాపుగా ఖాయమైనట్లేనని పార్టీవర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్ నుంచి ఎంపీ వెంకటేశ్ నేతకు టికెట్ వస్తే, కొప్పుల ఈశ్వర్‌కు పోటీ సులువుగా మారుతుందని పార్టీ వర్గాలు అనుకుంటున్నాయి. కేంద్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకటించిన తర్వాత అధికారికంగా పార్టీ అభ్యర్థుల పేర్లను బీఆర్ఎస్ ప్రకటించే అవకాశాలున్నాయి.

12న సదరం స్లాట్ బుకింగ్ : డీఆర్‌డీవో

పెద్దపల్లిటౌన్, ఫిబ్రవరి 9 : దివ్యాంగుల వైద్య నిర్ధారణ పరీక్షల కోసం ఈనెల 12న సోమవారం ఉదయం 11.35 గంటల నుంచి మీ సేవాకేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వీ శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్లాట్ బుకింగ్ అనంతరం మెడికల్ క్యాంపులకు వచ్చే సందర్భంలో దరఖాస్తుదారు దివ్యాంగుల రసీదుతో పాటు వికలాంగత్వ పరీక్ష కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో, వ్యక్తిగత మెడికల్ రిపోర్ట్‌లను తీసుకురావాలని తెలిపారు.

ఆన్‌లైన్ నమోదును పరిశీలించిన ఆర్డీవో

సుల్తానాబాద్, ఫిబ్రవరి 9: మహాలక్ష్మి పథకం ద్వారా ఐదు వందలకే వంట గ్యాస్ కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల వివరాల పరిశీలన కార్యక్రమాన్ని శుక్రవారం పెద్దపల్లి ఆర్డీవో మదన్‌మోహన్‌రెడ్డి పర్యవేక్షించారు. సుల్తానాబాద్ మండలం రేగడిమద్దికుంట గ్రామంలో ఈ పథకం కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు సంబంధించి పూర్తి వివరాలను తెలుసుకోవడానికి వివరాలను యాప్‌లో నమోదు చేసే ప్రక్రియ కొనసాగుతోంది. రేగడిమద్దికుంట, అల్లీపూర్ గ్రామాల్లో కొనసాగుతున్న తీరును ఆయన పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు అందజేశారు.

పన్ను వసూళ్ళ కోసం స్పెషల్ డ్రైవ్

య్యైటింక్లయిన్‌కాలనీ, ఫిబ్రవరి 9: కాలనీ పరిధిలో పన్ను వసూళ్ళ కోసం రామగుండం కార్పొరేషన్ ఆర్ఐ శంకర్‌రావు ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నల్లా బిల్లులు, ఇంటి పన్నులు, ట్రేడ్ లైసెన్స్‌ల వసూలు శాతం తక్కువగా ఉన్నందున కమిషనర్ ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఎక్కువ మొత్తంలో ఉన్న బకాయిదారుల వద్దకు వెళ్ళి పన్నులు చెల్లించాలని కోరారు. సకాలంలో పన్నులు చెల్లించి కార్పొరేషన్ అభివృద్ధికి సహకరించాలని ఆర్ఐ శంకర్‌రావు సూచించారు. కాలపరిమితి దాటితే అపరాధ రుసుం విధించడం జరుగుతుందని, ఇల్లు లేదా, దుకాణం సీజ్ చేయాల్సి వస్తుందని సూచించారు. ఈసందర్భంగా అక్కడికక్కడే కార్పొరేషన్ సిబ్బందికి పలువురు ఇంటి యజమానులు బిల్లులు చెల్లించారు. ఈస్పెషల్ డ్రైవ్‌లో ఆర్ఐ-2 కర్ణాకర్, సూపర్ వైజర్ ఆడువ సోమేష్, బిల్‌కలెక్టర్ భవాని ప్రసాద్ పాల్గొన్నారు.

పోటీ పరీక్షల మెటీరియల్‌ను అందుబాటులో ఉంచాలి

- అదనపు కలెక్టర్ అరుణశ్రీ



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

పెద్దపల్లి కల్చరల్, ఫిబ్రవరి 9 : జిల్లాలోని గ్రంథాలయాల్లో యువతకు ఉపయోగపడే విధంగా పోటీ పరీక్షల మెటీరియల్ ను అందుబాటులో ఉంచాలని అదనపుకలెక్టర్ జే. అరుణశ్రీ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్లో అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అధ్యక్షతన జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశం (బడ్జెట్ 2024-25) నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థకి సంబంధించిన 2023-24 అంచనాలు, పద్దుల వారీగా అయిన నిఖర ఖర్చులు, 2024-25 సంవత్సరానికి పద్దుల వారీగా అంచనా వేసిన ఆదాయ వ్యయాలను సభ్యులతో చర్చించారు. అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ గ్రామపంచాయతీల నుంచి జిల్లా గ్రంథాలయ సంస్థకు చెల్లించవలసిన సెస్సు వివరాలను అడిగితెలుసుకొని బకాయి ఉన్న గ్రంథాలయ సెస్సును చెల్లించుటకు అన్ని గ్రామపంచాయతీలకు ఆదేశాలు జారీ చేయాలని డీపీవోను ఆదేశించారు. జిల్లాలోని అన్ని గ్రంథాలయాల్లో పాఠకులకు కావలసిన పోటీ పరీక్షల పుస్తకాలను కొనుగోలుచేసి అందుబాటులో ఉంచాలని, జిల్లాలోని గ్రామ పంచాయితీలలో పబ్లిక్ రీడింగ్‌రూములను ఏర్పాటు చేసేందుకు వసతి ఏర్పాటు నిమిత్తం గ్రామ పంచాయతీ వారు సిద్ధంగా ఉంటే, వారి గ్రామాలలో పబ్లిక్ రీడింగ్ రూములు ఏర్పాటుకు జిల్లా గ్రంథాలయ సంస్థ తరుపున మంజూరి ఇవ్వాలని తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మెంబర్ కన్వీనర్, కార్యదర్శి ఎ.వి.యన్.రాజు, సభ్యులు జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లా విద్యాశాఖాధికారి డి.మాధవి, జిల్లా పౌర సంబంధాల శాఖాధికారి అయూబ్ ఖాన్, వ యోజన విద్య ఉప సంచాలకులు తరుపున వారి ప్రతినిధి, జిల్లా గ్రంథాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ కేసులను పరిష్కరించాలి

పెద్దపల్లిటౌన్, ఫిబ్రవరి 9: ఎస్సీ, ఎస్టీ కేసులను సమీక్షిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ కమిటీ సభ్యులకు, పోలీస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీ కృత కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అధ్యక్షతన జిల్లా విజి లెన్స్ మానిటరింగ్ కమిటీ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సమావేశం నిర్వహించారు. కమిటీ సభ్యులు అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పి పరిష్కరించవలసిన సమస్యలను తదుపరి సమావేశంలో లిఖితపూర్వక సమాధానం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. పెద్దపల్లి, గోదావరిఖని ఏసీపీలు మహేష్, శ్రీనివాస్ రావు లు, ఎస్.ఈ. ఎన్పీడిసిఎల్., జిల్లా మత్స్య శాఖ అధికారి భాస్కర్, కమిటీ సభ్యులు, ఎన్జీవో సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తు సవరణలు పూర్తి చేయాలి : కలెక్టర్

పెద్దపల్లిటౌన్, ఫిబ్రవరి 9: నిర్దేశిత సమయంలో ప్రజాపాలన దరఖాస్తు సవరణలు పూర్తిచేయాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పెద్దపల్లిలోని 13వ వార్డులో జరుగుతున్న మహాలక్ష్మి పథకం గ్యాస్ సబ్సిడీ లబ్ధిదారుల వివరాల సేకరణ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాలక్ష్మి పథకం కింద 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లను అర్హులకు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, ప్రజా పాలన కార్యక్రమం లో తీసుకున్న దరఖాస్తులలో వివరాలను క్షేత్రస్థాయిలో ధ్రువీకరించాలని కలెక్టర్ తెలిపారు. నిర్దేశించిన సమయంలోగా క్షేత్రస్థాయి ధ్రువీకరణ పూర్తిచేయాలని, ప్రతి ఇంటికి వెళ్లి తప్పనిసరిగా వివరాలను సేకరించాలని, అర్హులందరికీ ప్రభుత్వ పథకం అందే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వేంకటేశ్, వార్డుకౌన్సిలర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రామగిరి ఎంపీడీవో, ఎంపీవోలపై వేటు

- ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్

రామగిరి, ఫిబ్రవరి 9: రామగిరి ఎంపీడీవో, ఎంపీవోలపై వేటు పడింది. ప్రోటోకాల్ నిబంధనలు విస్మరించి విధులపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా ఎంపీడీవో ఐ రమేశ్ సస్పెన్షన్‌కు గురయ్యారు. జనవరి 31న మండలంలోని నాగేపల్లిలో జరిగిన అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాల్లో ప్రోటోకాల్ విస్మరించి పాత తేదీల్లోని శిలాఫలకాలను పెట్టి బాధ్యతారహితంగా వ్యవహరించడం కారణంగా వేటుపడింది. అలాగే వెంకట్రావ్‌పల్లి మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌గౌడ్ ఎంపీవో భాస్కర్‌పై ఇచ్చిన ఫిర్యాదు మేరకు జరిపిన విచారణలో అభ్యంతర ఖర్చులకు పాల్పడినట్లు వెల్లడి కావడంతో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖకు సరెండర్‌చేస్తూ శుక్రవారం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ఉత్తర్వులు జారీచేశారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఆశా వర్కర్ల ధర్నా



కలెక్టర్ ఎదుట ధర్నా చేస్తున్న ఆశా వర్కర్లు

పెద్దపల్లిటౌన్, ఫిబ్రవరి 9: పెండింగ్ వేతనాలు చెల్లించాలంటూ ఆశా వర్కర్లు శుక్రవారం కలెక్టరేట్ ఎదుటధర్నా చేపట్టారు. అనంతరం అదనపు కలెక్టర్ అరుణశ్రీకి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయకార్యదర్శి జీ జ్యోతి మాట్లాడుతూ రెండు నెలలుగా ఆశా వర్కర్లకు పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని, అభయహస్తం, గృహలక్ష్మి తదితర పనుల నుంచి ఆశాలను మినహాయించాలని, డెలివరీల టార్గెట్స్ రద్దు చేయాలని, 18వేల రూపాయలు వేతనం నిర్ణయించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆశా వర్కర్ల సమస్యలను పరిశీలించి పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రవీందర్, సంఘం జిల్లా కార్యదర్శి రజిత జిల్లా నాయకులు శివ లీల, సువర్ణ, స్వరూప, స్వప్న, శోభ, జ్యోతి, రజిత, మంజుల, పద్మ, రాజేశ్వరి, సంధ్యారాణి అన్ని పీహెచ్‌సీల ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

కాయకల్ప అవార్డుల ప్రదానం



అవార్డు అందుకుంటున్న 'ఖని' ఆసుపత్రి సూపరింటెండెంట్



అవార్డును స్వీకరిస్తున్న డాక్టర్ నిస్సీక్రిస్టియాన

కళ్యాణ్‌నగర్, ఫిబ్రవరి 9: గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి కాయకల్ప అవార్డు లభించింది. 2023 మార్చిలో ఆసుపత్రిలోని వివిధ విభాగాల్లో రోగులకు అందుతున్న సేవలపై నిర్వహించిన సర్వేలో రాష్ట్ర స్థాయిలో మూడవ స్థానంలో నిలిచిన గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి ఈ అవార్డు లభించింది. శుక్రవారం ఈ అవార్డును ఆసుపత్రి సూపరింటెండెంట్ దయాల్‌సింగ్‌కు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో ప్రమోద్‌కుమార్‌తో పాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఎలిగేడు : మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సుల్తాన్‌పూర్, ధూళికట్ట హెల్త్ అండ్‌వెల్‌నెస్ సెంటర్లలో అందుతున్న సేవలకు గాను జాతీయ స్థాయి కాయకల్ప అవార్డు దక్కింది. శుక్రవారం కలెక్టర్ ముజమెల్‌ఖాన్ చేతుల మీదుగా పీహెచ్‌సీ డాక్టర్ నిస్సీక్రిస్టియాన అందుకున్నారు.అనంతరం వైద్యురాలు మాట్లాడుతూ సర్పంచ్‌లు సింధూజ, వెంకటేశ్వరరావు, కావేరిలకు కృతజ్ఞతలు తెలిపారు.

మొసళ్లు ఉన్నాయి జాగ్రత్త..!

పాలకుర్తి, ఫిబ్రవరి 9: మండలంలోని కుక్కలగూడూర్ గ్రామంలో మొసళ్లు ఉన్నాయంటూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ కలకలం రేపుతోంది. గ్రామంలోని ఎల్లంపల్లి బ్యాక్‌వాటర్ నిలువ నీటిలో మొసళ్లు తిరుగుతున్నట్లు గ్రామస్థుల సమాచారం మేరకు శుక్రవారం ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా అటవీశాఖ అధికారులు ఆ ప్రాంతంలో డ్యాం నీటిలో మొసళ్ళు ఉన్నాయి.. జాగ్రత్త అంటూ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఫారెస్టు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ పల్లెర్ల దేవదాసు తదితరులున్నారు. త్వరలో సమ్మక్క-సారలమ్మ జాతర ఉన్నందున భక్తులు ఈ డ్యాం నీటిలోనే పుణ్యస్నానాలు చేస్తారు. జాతరకు వచ్చి స్నానాలు చేసే భక్తులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని అటవీ శాఖ అధికారులు, గ్రామస్తులు సూచిస్తున్నారు.



ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తున్న అధికారులు


ఇటుక బట్టీలో లేబర్ అధికారుల విచారణ

రామగిరి, ఫిబ్రవరి 9: మండలంలోని లొంకకేసారం బ్రిక్స్ ఇండస్ట్రీలో యాజమానులు దాడి చేస్తున్నారని బీహర్ కూలీ గురువారం రాత్రి పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయగా, దినపత్రికల్లో వచ్చిన వార్తల ఆధారంగా శుక్రవారం లేబర్ డిపార్ట్మెంట్ అధికారులు స్పందించారు. శుక్రవారం గ్రామశివారులోని సాయి బ్రిక్స్‌లో కూలీలతో జరిగిన ఘటనపై జిల్లా లేబర్ విభాగం అసిస్టెంట్‌కమీషనర్ కోటేశ్వర్లు, గోదావరిఖని అసిస్టెంట్‌లేబర్ ఆఫీసర్ మెరుగు శ్రీకాంత్‌లు విచారణ చేపట్టారు. అధికారులతో బ్రిక్స్ యాజమానులు వాగ్వాదానికి దిగారు. ఎస్ఐ రవీప్రసాద్ జోక్యంతో కూలీలను వారి స్వస్థలాలకు తరలించాలన్న అధికారుల ఆదేశాలకు బట్టి యాజమానులు అంగీకారం తెలిపారు.

TEACHERS WANTED
KRISHNAVENI TALENT SCHOOLS
VEMULAWADA.
Applications are invited for the following positions
★ Principals for (Pre-Primary, Primary and High School)
★ Trained Graduate Teachers for All Subjects:-NUR to 10th
★ PET/SUPERVISORS
Interview Date: 11/02/2024(Sunday)
9.30am to 1.30 pm
Contact No: 90598 19019 / 90590 92677

సదా మీ సేవలో ఆంధ్రజ్యోతి
అ చిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి
చందాదారులు గా చేరాలనుకుంటూన్నారా!
అయితే దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితె చాలు
మా సిబ్బంది తక్షణం వచ్చి మీకు ప్రతిక అందే ఏర్పాటు చేస్తారు
పత్రిక పంపిణీలో మీకు ఏమైనా అసౌకర్యం
ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు
మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు
పెద్దపల్లి : 95026 53871
గోదావరిఖని : 98482 53767
సుల్తానాబాద్ : 98499 48941
C.O : 99854 11276
ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

BLASTING BLOCKBUSTER నేడే చూడండి



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
(టికెట్ ధర : 150/- 110/- 50/-

అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
తారకరామ 70ఎంఎం - కాచిగూడ 11.15,2.15,6.00,9.00

GLOBAL CINEMAS LLP

VALENTINE TEDDY DAY
నేడే బ్రహ్మాండమైన విడుదల



(టికెట్ ధర : 110/- 80/- 50/-
సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 2.00,9.00
తాళ్ళూరి 70ఎంఎం - ఇసిఐఎల్ 11.00,6.00
మల్టీప్లెక్స్ టికెట్ ధర : 150/-

GEETHA FILM DISTRIBUTERS

IN CINEMAS NOW



RAMAKRISHNA GLITTERATI
AMB CINEMAS GACHHIBOWLI
PRASADS MULTIPLEX NTR GARDENS
PVR INOX
CYBERABAD INORBIT MALL - MADHAPUR | SUJANA FORUM PRISTAGE MALL - KPHB | ICON HI-TECH - MADHAPUR | NEXT GALLERIA MALL - PANJAGUTTA | IRRAM MANZIL | MUSARAMBAGH | CENTRAL MALL - PANJAGUTTA | RK MALL - BANJARA HILLS | ATRIUM MALL - GACHIBOWLI | PRESTON PRIME - GACHIBOWLI | S2 CINEMAS - MALLAPUR | GVK ONE - BANJARA HILLS | MP MALL - KACHIGUDA | GSM MALL - MIYAPUR | SATTVA NECKLACE MALL - KAVADIGUDA | ASHOKA - KUKATPALLI |
LULU MALL - KUKATPALLY | MANTRA MALL - ATTAPUR | CCPL - MALKAJGIRI | SUDHA - SHALIBANDA | DSL VIRTUE MALL - UPPAL
SHALINI SIVANI - DSKN | BALANAGAR | CHNADRA NAGAR | MIYAPUR | MALKAJGIRI
CINE PLANET - KOMPALLY | M CUBE MALL - ATTAPUR |
AAA CINEMAS AMEERPET
GACHHIBOWLI | AMEERPET | S2 CINEMAS - MALLAPUR | SKY MALL SANATH NAGAR
TIVOLI SECUNDERABAD
VENKATARAMANA COMPLEX - KACHIGUDA
AMR MALL - MOULALI
PRIYA THEATRE MALLAPALLI
METRO THEATRE BAHADURPURA
SAI RAJA MUSHEERABAD

అదనపు కట్నం కోసం వేధించిన వారిపై కేసు

కొడిమ్యాల, ఫిబ్రవరి 9: అదనపు కట్నం కావాలంటూ నిత్యం వేధిస్తున్న ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు కొడిమ్యాల హెడ్‌కానిస్టేబుల్ అర్జరాజు శనివారం తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని నమిళికొండ గామానికి చెందిన లావణ్యకు సిరిసిల్ల పట్టణానికి చెందిన పల్లెపు కుమార్‌తో ఐదేళ్ల క్రితం వివాహం జరిగింది. పెళ్లి సమయంలో కట్నంగా ఐదు తులాల బంగారు నగలు, ద్విచక్ర వాహనం అందించారు.

వీరికి ఒక కూతురు జన్మించింది. రెండు సంవత్సరాల నుంచి లావణ్యను రెండు లక్షల రూపాయల అదనపు కట్నం తీసుకరావాలని భర్త పల్లెపు కుమార్, అత్తమామ, ముగ్గురు ఆడపడుచులు, మానసికంగా వేధిస్తున్నారంటూ లావణ్య చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

వ్యభిచార గృహంపై పోలీసుల దాడి

కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 9: మంకమ్మతోటలో ఒక ఇంటిని అద్దెకు తీసుకుని వ్యభిచారం నిర్వహిస్తున్న ఒక మహిళను అరెస్టు చేశామని రెండో టౌణా సీఐ వెంకటేష్ తెలిపారు. విటుడు రాజు, యువతులను తీసుకువస్తున్న వ్యక్తి ప్రశాం త్, ఇంటి యజమాని రూప్‌సింగ్‌లపై కేసు నమోదు చేవామని తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 9 : సప్తగిరి కాలనీలో పేకాట ఆడుతున్న ఆరుగురు పేకాటరాయుళ్లను శుక్రవారం అరెస్టు చేశామని రెండో టౌణా సీఐ వెంకటేశ్ తెలిపారు. పట్టుబడినవారి వద్ద నుంచి 36,070 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.


కాలువలోపడి యువకుడి గల్లంతు

చొప్పదండి, ఫిబ్రవరి 9: చొప్పదండి పట్టణ శివారులోని డి-86 కాలువలో పడి యువకుడు గల్లంతు అయినట్లు ఎస్‌ఐ ఉపేంద్రచారి తెలిపారు. షేక్ యూసుఫ్(25) బంధువుతో కలిసి శుక్రవారం సాయంత్రం చిల్లవాడ సమీపంలో డి-86 కాలువ మెట్ల వద్ద స్నానం చేస్తుండగా ఒక్కసారిగా నీటి ప్రవాహం పెరగడంతో నాటిలో గల్లంతు అయ్యాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

పెద్దపాపయ్యపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

హుజూరాబాద్‌రూరల్, ఫిబ్రవరి 9: మండలంలోని పెద్దపాపయ్యపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి బి. ప్రసాద్‌ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. న్యాయబద్ధమైన విధులను విస్మరించి, అసభ్యంగా ప్రవర్తించడం, అసభ్య పదజాలం ఉపయోగించడం, ఉన్నతాధికారుల ఆదేశాలను ధిక్కరించినందుకు గాను సస్పెండ్ చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ఈనెల 16న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

ఈనెల 16న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెక్స్ ఎ/సి - మూసాపేట్
SKML MOTION PICTURES (GANESH BHARI) 9296509333

MASSIVE RESPONSE నేడే చూడండి



సప్తగిరి 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 10.45,2.00,5.45,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
వెంకటరమణ/పద్మావతి ఎ/సి - కాచిగూడ 2.45,6.15
భ్రమరాంబ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,6.30
తాళ్ళూరి 70ఎంఎం ఎ/సి - ఇసిఐఎల్ 2.15,9.15
మేఘా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.15
భుజంగ 70ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట్ 11.15,2.15,6.00,9.00
విజేత 70ఎంఎం ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00
ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 11.00,6.05
ముక్తా ఏ.ఐ.లక్ష్మి ఎ/సి - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం 11.00,6.00
SVC శ్రీలక్ష్మి ఎ/సి - కర్మన్‌ఘాట్ 2.30,9.30
నర్తకి 70ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

మంథని నుంచే పీవీ రాజకీయ ప్రస్థానం

- 1957 నుంచి నాలుగుసార్లు మంథని ఎమ్మెల్యేగా వరుస విజయాలు - ఉమ్మడి ఏపీలో వివిధ శాఖల మంత్రిగా, సీఎంగా సేవలు- పీవీకి భారతరత్న ప్రకటించిన కేంద్రప్రభుత్వం



మంథని, ఫిబ్రవరి 9: మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నర్సింహారావు మంథని నుంచి తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. మాజీ ప్రధానమంత్రి పీవీ దేశానికి చేసిన సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం దేశంలో అత్యున్నమైన భారతరత్న అవార్డును ప్రకటించిన నేపథ్యంలో శుక్రవారం మంథని ప్రాంత వాసులు, రాజకీయ పార్టీల నేతలు మంథని తో పీవీకి ఉన్న అనుబంధాన్ని మరో మారు నెమరువేసుకున్నారు. 20 ఏళ్లపాటు ప్రజలు, కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష పార్టీల నేతలు, అధికారులతో కలిసిమెలిసి మంథనిలో పీవీ నర్సింహారావు రాజకీయ కార్యకలాపాలు కొనసాగించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు 1957లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మంథని నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పీవీ నర్సింహారావు పోటీచేసి ఘనవిజయ సాధిం చి తన రాజకీయాల్లో తన ప్రస్థానాన్ని ప్రారంభించారు. అనతరం జరిగిన 1962, 1967, 1972 శాసనసభ ఎన్నికల్లో మంథని నుంచి వరుసగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పీవీ గెలుపొందారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో వైద్య ఆరోగ్యశాఖ, విద్యా శాఖల మంత్రిగా, కొద్దినెలల పాటు సీఎంగా సేవలందించారు. అనంతరం ఎంపీగా పోటీచేసి దేశ రాజకీయాల్లో అరంగేట్రం చేశారు. పలుమార్లు ఎంపీగా గెలుపొంది కేంద్రమంత్రిగా, ప్రధానమంత్రిగా పనిచేసి ప్రజాపాల నలో తన రాజకీయ చతురతను చాటుకున్నారు. మంథని పట్టణానికి విద్యుత్ కల్పన, గోదావరినది నుంచి తాగునీరు అందించడానికి పైప్‌లైన్, నల్లా కనెక్షన్లు, బొక్కలవాగుపై వంతెన నిర్మాణం, అడవిసోమన్‌పల్లి వద్ద మానేరు నది భారీ వంతెన నిర్మాణం తోపాటు అనేక రోడ్లు, విద్యా, వైద్య సేవలను విస్తరించడానికి పీవీ ఎనలేని కృషి చేశారు.

పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు మంథని ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా మంథని పాత పెట్రోల్ పంపు చౌరస్తాలో పీవీ నర్సింహారావు విగ్రహాన్ని ఏర్పాటు ప్రతిష్ఠించి ఘనంగా ఆవిష్కరించారు. పీవీ నర్సింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు ప్రకటించడంపై మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, జడ్పీ చైర్మన్ పుట్ట మధు, కాంగ్రెస్ పార్టీ నేతలు శుక్రవారం వేర్వేరుగా హర్షం వ్యక్తం చేశారు. స్థానిక పీవీ విగ్రహానికి బెజ్జంకి డిగంబర్, మేడగోని రాజమౌళిగౌడ్, రామడుగు మారుతి తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



పీవీ నరసింహారావును సత్కరిస్తున్న నాటి ఎంపీ చొక్కారావు(ఫైల్)

● నాటి 'రాజన్న' ధర్మకర్తకు భారతరత్న

వేములవాడ: ఒకప్పుడు వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తగా సేవలందించిన దివంగత మాజీ ప్రధాని పాముల పర్తి వెంకట నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం దేశంలోనే అత్యున్నతమైన భారతరత్న పురస్కారం ప్రకటించడంపై వేములవాడ వాసులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తగా ఈ ప్రాంతంతో అనుబంధం కలిగి ఉన్నాడు. 1956లో అప్పటి రాజన్న ఆలయ ట్రస్ట్ అధ్యక్షుడు రేగులపాటి అనంత రావుతో పాటు రాజన్న ఆలయ ట్రస్ట్ సభ్యులుగా పీవీ నరసింహారావు కొనసాగారు. 1990లలో వేములవాడ రాజన్న దర్శనానికి కూడా వచ్చారు. అప్పటి ఎంపీ చొక్కారావు ఈ సందర్భంగా పీవీ నరసింహారావును రాజన్న ఆలయంలో సన్మానించి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. పీవీ నరసింహారావు కు భారతరత్న పురస్కారం ప్రకటించడంపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, విశ్వహిందూ పరిషత్ నాయకుడు డాక్టర్ మధు రాధాకిషన్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

జయహో పీవీ.. భారతదేశపు లీవి

కరీంనగర్ కల్చరల్: ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన మాజీ ప్రధాని, బహుభాషా కోవిదుడు, సాహితీవేత్త పాములపర్తి వేంకట నరసింహారావును దేశ అత్యున్నత పురస్కారం 'భారతరత్న' ప్రకటించగా కొందరు సాహితీవేత్తలు ఈ సందర్భంగా వారి అభిప్రాయాలను 'ఆంధ్రజ్యోతి'తో పంచుకున్నారు.

● సముచిత గౌరవం దక్కింది

- డాక్టర్ గంద్ర లక్ష్మణరావు, సాహితీవేత్త, అవధాని



పీవీకి సముచిత గౌరవం దక్కింది. యావత్ దక్షిణ భారతదేశంతో పాటు తెలుగువారందరూ గర్వించదగ్గ విషయం. ఆర్థికంగా దిగజారుతున్న దేశ ఆర్థిక వ్యవస్థను తన మేధాశక్తితో పునరుద్ధరించిన గొప్ప రాజనీతిజ్ఞుడు. జాతిని నిద్ర లేపి పురోగమింపజేయడం నా కల అని జీవితాన్ని ప్రజలకు అంకితం చేసిన నిస్వార్థ రాజకీయ నాయకుడు. సాహితీవేత్తగా కూడా తగినంత గౌరవం లభించాల్సి ఉంది.

● అర్హత గల వ్యక్తుల్లో అగ్రగణ్యులు

- డాక్టర్ నలిమెల భాస్కర్, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, కరీంనగర్



పురస్కారానికి పీవీ సర్వ విధాల అర్హత గల వ్యక్తుల్లో అగ్రగణ్యుడు. భారతీయులు, తెలుగువారు మరచిపోలేని ఓ అరుదైన, అపూర్వ, మధుర ఘట్టం. కరీంనగర్ ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసిన ఆయన ఘనత మరింత ఉన్నత శిఖరాలకు చేరింది. రాజనీతిజ్ఞత, భూ, ఆర్థిక సంస్కరణలు, మాతృభాషా విద్యావిధానం వంటి అంశాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఆయన గొప్ప సృజనకారుడు. ఆయన రచనల్లో, అనువాదాల్లో అప్పుడే తెలంగాణ ముద్ర స్పష్టంగా కనిపించేది. గొల్ల రామవ్వ కథే కాకుండా ఆయన రాసిన హాస్య, వ్యంగ్య, రాజకీయ, అధిక్షేప నవల 'మంగయ్యగారి అదృష్టం'.

● పీవీ కుటుంబ సభ్యుడిగా గర్విస్తున్నా



-కేవీ సంతోష్‌బాబు, పీవీ సాహిత్యపీఠం అధ్యక్షుడు, కరీంనగర్

పీవీ తమ్ముడి అల్లుడిగా గర్విస్తున్నా. 2017లో పీవీ సాహిత్యపీఠం నెలకొల్పి ప్రతీ యేటా పురస్కారాలి స్తున్నాం. రచయితలకు కూడా ఎంతో గర్వకారణం.

● ఒక లోటు భర్తీ అయింది...

- వారాల ఆనంద్, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, కరీంనగర్



పీవీ తన జీవితంలో అందుకోని శిఖరాలు లేవు. భారతరత్న పురస్కారంతో ఒక లోటు భర్తీ అయింది. భాషా సాహిత్య పరంగా ఆయన సేవలు అమోఘం. నవీన ఆర్థిక వ్యవస్థలో ఆయన ఒక కొత్త ఒరవడి సృష్టించారు.

● పీవీకి భారతరత్న ఇవ్వడం భేష్..

- ఎంపీ బండి సంజయ్‌కుమార్

కరీంనగర్ టౌన్: మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నర్సింహారావు రాజకీయాలకు అతీతంగా దేశానికి చేసిన సేవలను గుర్తించి దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ప్రకటించడం అభినందనీయం. ఈ పురస్కారాన్ని అందించిన మోదీ ప్రభుత్వానికి ధన్యవాదాలు. తెలుగు ప్రజలకు ప్రత్యే కించి తెలంగాణకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాం. పీవీ నర్సింహారావును కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విస్మరించింది. బీఆర్ఎస్ కేవలం రాజకీయ లబ్ధికే వాడుకున్నది.

● తెలంగాణకు దక్కిన అరుదైన గౌరవం

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్

తెలంగాణ ముద్దుబిడ్డ, భారత మాజీ ప్రధాని పీవీ నర్సింహారావుకు దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ప్రకటించడం తెలంగాణకు దక్కిన అరుదైన గౌరవం. గతంలోనే బీఆర్ఎస్ పార్టీ పీవీ నర్సింహారావుకు భారత రత్న ప్రకటించాలని డిమాండ్ చేసింది.

● జిల్లా వాసులకు గర్వకారణం..

- మేయర్ యాదగిరి సునీల్‌రావు

భారత మాజీ ప్రధాని పీవీ నర్సింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న అవార్డును ప్రకటించడం హర్షణీయం. జిల్లా వాసులకు గర్వకారణం. మాజీ సీఎం కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పీవీకి భారతరత్న ఇవ్వాలని కేంద్రాన్ని డిమాండ్ చేసింది. మోదీ సర్కార్‌కు నగరప్రజల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నాం.

పీవీ పేరిట వెలిసిన ఓ గిరిజన గ్రామం

మంథని: చుట్టూ పరుచుకున్న పచ్చటి అడవి.. పక్కనే మానేరు జల తరంగాలు.. లోకం పోకడలు పెద్దగా తెలియని అమాయక గిరిజనులకు ఆవాస కేంద్రం.. వెరసి.. మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ పీవీ నర్సింహారావు పేరిట ఓ గ్రామం ఆవిర్భవించింది. పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలోని మల్హర్ మండలం కొయ్యూరు గ్రామపంచాయతీ పరిధిలో పీవీనగర్‌ను దాదాపు 55 ఏళ్ళ క్రితమే గిరిజనులు ఏర్పాటు చేసుకున్నారు. జిల్లా పునర్విభజనలో భాగంగా ప్రస్తుతం మల్హర్ మండలం పరిపాలనపరంగా భూపాలపల్లి జిల్లాలో కొనసాగుతోంది. పెద్దపల్లి-భూపాలపల్లి జిల్లాల సరిహద్దుగా ఉన్న మంథని-మల్హర్ మండలాల్లోని మానేరు నది ఒడ్డున గిరిజనులు పీవీనగర్‌ను ఏర్పాటు చేసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా పీవీ 1971లో మానేరు నదిపై భారీ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి నియోజకవర్గంలో తొలి బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయించారు. మంథని పట్టణ శివారులోని బొక్కలవాగుపై సైతం వంతెన నిర్మించారు. బ్రిడ్జి నిర్మాణం సమయంలో తమకు చాలా కాలంపాటు ఉపాధి లభించడంతోపాటు తరుచూ మానేరునది వరదల ముంపుతో సతమతమైన అడవిసోమన్‌పల్లి గ్రామానికి చెందిన యాకపోడు అనే గిరిజన తెగకు చెందిన ప్రజలు ఆ బాధ లేకుండా ఉండటానికి బ్రిడ్జి అవతలి వైపు అనువుగా ఉన్న స్థలంలో నూతనంగా గ్రామాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ స్థలం రిజర్వు ఫారెస్టుది కావడంతో అటవీ శాఖ అధికారుల నుంచి ఇబ్బందులు లేకుండా పీవీ చొరవ తీసుకొని గిరిజనులు ఊరిని ఏర్పాటు చేసుకోవడానికి సహకరించారు. దీంతో గిరిజనులంతా ఆయన పేరిట పీవీ నగర్ నామకరణం చేసుకున్నారు. ప్రస్తుతం గ్రామంలో 52 యాకపోడు అనే గిరిజన కుటుంబాలు నివసిస్తున్నాయి. నాటి నుంచి పీవీ నగర్‌గా మంథని-కాటారం ప్రధాన రహదారి పక్కనే దర్శిమిస్తోంది.



పీవీ నగర్ విలేజ్ వ్యూ

జాతీయ వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపిక



విద్యార్థులతో డీఈవో జనార్దన్‌రావు

కరీంనగర్ స్పోర్ట్స్, ఫిబ్రవరి 9: బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో ఈ నెల 13 నుంచి 16 వరకు జరగనున్న జాతీయస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు నగునూరు జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ఎంపికయ్యారు. ఈనెల 3,4 తేదీల్లో జిల్లా కేంద్రంలోని సప్తగిరి ఉన్నత పాఠశాలలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-17 వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో విశేష ప్రతిభ చాటిన ఇద్దరు క్రీడాకారులు డి.శృతి, టి. భానుప్రసాద్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని జిల్లా ఎస్‌జీఎఫ్ ప్రధాన కార్యదర్శి పోతన శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం డీఈవో సీహెచ్ జనార్దన్‌రావు క్రీడాకారులను అభినందించారు. జాతీయస్థాయి పోటీల్లోనూ ప్రతిభ చాటి పతకాలతో తిరిగి రావాలన్నారు. కార్యక్రమంలో కేజీఎఫ్ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాత కక్షలతోనే హత్య

16 గంటల్లో కేసును ఛేదించిన పోలీసులు

నిందితుడి అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు

కోరుట్ల ఫిబ్రవరి 9 : కోరుట్ల పట్టణంలోని అర్బన్ కాలనీలో గురువారం జరిగిన హత్య కేసును పోలీసులు 16 గంటల్లో ఛేదించారు. హత్యకు పాత కక్షలే కారణమని పోలీసులు నిర్ధారణకు వచ్చారు. నిందితుడిని శుక్రవారం అరెస్ట్ చేశారు. కోరుట్ల సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హత్య కేసుకు సంబంధించిన వివరాలను సీఐ ప్రవీణ్‌కుమార్ వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని అర్బన్ కాలనీకి చెందిన వాసాల రఘుకు వెంకటరమణ(55)కు కొద్ది రోజులుగా పాత కక్షలు ఉన్నాయి. దీంతో పాటు తన తల్లిపై అసభ్యంగా ప్రచారం చేస్తున్నాడని కొన్ని సార్లు వెంకటరమణతో రఘు గొడవ పడ్డాడు. పెద్దమనుషుల సమక్షంలో ఇదే విషయమై పలుసార్లు పంచాయితీలు జరిగినా వెంకటరమణ ప్రవర్తన మారలేదు. దీంతో పాటు పోలీస్‌స్టేషన్‌లో రఘుపై తప్పుడు సమాచారం ఇచ్చి కేసు నమోదుకు వెంకటరమణ కారకుడయ్యాడు. అటు తల్లిపై అసభ్యంగా ప్రచారం చేయడంతో పాటు తనపై కేసు పెట్టించడంతో వెంకటరమణపై రఘు పగ పెంచుకుని హత్యకు వ్యూహం రచించాడు. ఈనెల 8వ తేదీన సాయంత్రం వెంకటరమణ కాలనీకి వచ్చి వెలుతున్న సమయంలో అక్కడే మాటు వేసి ఉన్న రఘు తన వెంట తెచ్చుకున్న కత్తితో వెంకటరమణపై దాడి చేసి హతమార్చాడు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యాడు. కాలనీవాసులు, మృతుడి భార్య ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు నిందితుడు రఘు అర్బన్ కాలనీలోని తన ఇంటి వద్ద ఉన్నాడనే సమాచారంతో ఎస్సై కిరణ్‌కుమార్ తన సిబ్బందితో వెళ్లి శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. హత్యకు వాడిన కత్తితో పాటు, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. కేసు విచారణలో చాకచక్యంగా వ్యవహరించిన కోరుట్ల ఎస్ఐ కిరణ్ కుమార్, కానిస్టేబుళ్ల విజయ్, సతీష్‌లను సీఐ ప్రవీణ్ కుమార్ అభినందించారు.



నిందితుడి అరెస్టు చూపుతున్న సీఐ ప్రవీణ్ కుమార్

చిన్నారి అపహరణకు యత్నించిన గుర్తు తెలియని వ్యక్తిపై కేసు

సిరిసిల్ల క్రైం, ఫిబ్రవరి 9: సిరిసిల్ల పట్టణంలోని ఓ పాఠశాల వద్ద మూడో తరగతి విద్యార్థినికి చాక్ లెట్ ఆశ చూపి అపహరించేందుకు యత్నించిన గుర్తు తెలియని వ్యక్తిపై కేసు నమోదు చేశమని టౌన్ సీఐ రఘుపతి శుక్రవారం తెలిపారు.

పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలోని ఓ పాఠశాల వద్దకు వెళ్లిన ఆగంతకుడు ఎనిమిదేళ్ల బాలికకు చాక్ లెట్ ఇచ్చి అపహరించేందుకు యత్నించాడు. ఆగంతకుడి చేయి కొరికి బాలిక తప్పించుకుంది. అతడిని పట్టుకునేందుకు ప్రయత్నించినా పరారయ్యాడు. పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయుడు జాషువా ఫిర్యాదుతో కేసు నమోదు చేశామని తెలిపారు.

మొలంగూర్ ఖిల్లాను అభివృద్ధి చేయాలి

శంకరపట్నం, ఫిబ్రవరి 9: శంకరపట్నం మండలం మొలంగూర్ ఖిల్లాను అభివృద్ధి పరచాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కో-ఆర్డినేటర్ జక్కని సంజయ్‌కుమార్ కేంద్ర పర్యటక శాఖ కార్యదర్శి వి విద్యావతి, రాకేష్‌కుమార్‌వర్మలకు వినతిపత్రం సమర్పించినట్లు శుక్రవారం తెలిపారు. మొలంగూర్ ఖిల్లా ప్రభుత్వ నిర్లక్ష్య కారణంగా శిథిలావస్థకు చేరిందన్నారు. ప్రభుత్వం స్పందించి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండలాధ్యక్షుడు బొంగోని అభిలాష్‌గౌడ్, చంద్రకాంత్ తదితరులు పాల్గన్నారు.

తాళం వేసి ఉన్న మూడిళ్లలో చోరీ

- ఐదు తులాల బంగారం, 20 తులాల వెండి, 27 వేల నగదు అపహరణ

కోనరావుపేట, ఫిబ్రవరి 9: తాళం వేసి ఉన్న ఇండ్లే టార్గెట్ చేసి గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడుతున్నారు. కోనరావుపేట మండలం మర్తనపేట గ్రామంలో మూడిళ్లకు తాళం వేసి ఉండడంతో ఆ ఇళ్లలో చోరీకి పాల్పడి ఐదు తులాల బంగారం, 20 తులాల వెండి, 27 వేల నగదును అపహరించారు. గ్రామానికి చెందిన బోనాల నర్సయ్య ఇంటికి తాళం వేసి బంధువుల ఇంటికి వెళ్లారు. తాళం పగుల గొట్టి ఇంట్లోకి చొరబడి ఐదు తులాల బంగారం, 20 తులాల వెండి, 25 వేల నగదును దోచుకెళ్లారు. కాగా తాళం వేసి ఉన్న గుమ్మడిదారి గౌరవ్వ ఇంట్లో రెండు వేల రూపాయలు నగదు, అలాగే మరో ఇంట్లో కూడా ఇదే విధంగా చోరీకి పాల్పడ్డారు. ఈ ఇంట్లో ఏమి దొరకకపోవడంతో వెళ్లిపోయారు. విషయం తెలుసుకున్న కోనరావుపేట ఎస్సై ఆంజనేయులు, ఏఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి గ్రామానికి చేరుకొని చోరీకి పాల్పడిన తీరును పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



పరిశీలిస్తున్న ఏఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి

తప్పిపోయిన బాలుడు: తల్లిదండ్రులకు అప్పగింత

కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 9: పశ్చిమబెంగాల్ రాష్ట్రం కోల్ కతాకు చెందిన బాలుడు కిషన్‌కుమార్(12)ను చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 ద్వారా జిల్లా బాలల సంక్షేమ సమితి(సీడబ్ల్యుసీ) ఆధ్వర్యంలో అతని తల్లిదండ్రులకు అప్పగిం చారు. ఈ నెల 3న కరీంనగర్ ఫిష్‌మార్కెట్‌లో కిషన్‌కుమార్(12) అనే బాలుడు అనుమానాస్పదంగా తిరుగుతుండగా ఒకటో టౌన్ పోలీసులు గుర్తించి వివరాలు సేకరించారు. సరైన సమాధానం రాకపోవటంతో సీడబ్ల్యుసీ ద్వారా ఓపెన్ షెల్టర్ ఫర్ బాయ్స్‌లో ఉంచారు. ఓపెన్ షెల్టర్ హోం సిబ్బంది బాలుడి వివరాలను అడగగా తనది పశ్చిమబెంగాల్‌లోని కోల్‌కత్తా అని చెప్పడంతో వెంటనే సీడబ్ల్యుసీ అధికారులు వివరాలు సేకరించి బాలుడి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. బాలుడి తల్లిదండ్రులు శుక్రవారం కరీంనగర్‌కు చేరుకుని వారి కొడుకు ఆధారాలు చూపడంతో వారికి అప్పగించారు. బాలుడు కోల్‌కతాలో 4వ తరగతి వరకు చదివి కుటుంబ ఆర్థిక ఇబ్బందులు, కుటుంబంలో గొడవల కారణంగా చదువు మానేశాడు. ఫిబ్రవరిలో తన అమ్మమ్మతో కలిసి హైదరాబాద్‌లో ఉంటున్న దగ్గరి బంధువుల వద్దకు రైల్‌లో వస్తుండగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో తప్పిపోయాడు. తప్పిపోయిన బాలుడు చివరకు కరీంనగర్‌కు చేరుకున్నాడు. బాలుడు తెలిపిన వివరాలతో బాలల సంక్షేమ సమితి అధికారులు తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో సీడబ్ల్యుసీ చైర్ పర్సన్ ధనలక్ష్మి, సభ్యులు రేండ్ల కళింగ శేఖర్, అర్చన, రాధ, విజయ్, చైల్డ్‌హెల్ప్ లైన్ 1098కు చెందిన సాయికిరణ్, ప్రియాంక, స్వప్న పాల్గొన్నారు.



బాలుడిని తల్లిదండ్రులకు అప్పగిస్తున్న అధికారులు

రాజన్నపేటలో శిలాఫలకం ధ్వంసం

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 9: ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామంలో ఇటీవల మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించిన ప్రగతి ప్రాంగణం శిలాఫలకాన్ని గుర్తు తెలియని వ్యక్తులు గురువారం అర్ధరాత్రి ధ్వంసం చేశారు. శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన వ్యక్తులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. నాయకులు నర్సయ్య, లక్ష్మారెడ్డి, తిరుపతి, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణమూర్తి, సురేందర్ తదితరులు ఉన్నారు.

● కేసు నమోదు..

రాజన్నపేటలోని ప్రగతి ప్రాంగణం శిలాఫలకాలను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడంపై కేసు నమోదు చేశామని ఎస్సై రమాకాంత్ శుక్రవారం తెలిపారు. గ్రామ శివారులోని ప్రగతి ప్రాంగణం శిలాఫలకాలను గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడంతో రూ.20వేల నష్టం వాటిల్లిందని పేర్కొంటూ గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్న గోసికంటి రవి ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు.

నేడే నవోదయ ప్రవేశ పరీక్ష

- ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు

చొప్పదండి, ఫిబ్రవరి 9: నవోదయ విద్యాలయంలో 9, 11వ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీచేసేందుకు శనివారం ప్రవేశపరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ మంగతాయరు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశ పరీక్ష పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని అన్నారు. ఉమ్మడి జిల్లాలోని 1,745 మంది విద్యార్థులు 9వ తరగతి ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోగా, 1144 మంది విద్యార్థులు 11వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. వీరి కోసం కరీంనగర్‌లో 11 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. విద్యార్థులు హాల్‌టికెట్‌తోపాటు ఏదైనా గుర్తింపు కార్డును వెంట తీసుకురావాలని సూచించారు.

రాజన్న ఆలయంలో దొంగ చేతివాటం

- చితకబాదిన భక్తులు



యాత్రికులకు నగదు తిరిగి అందజేస్తున్న ఆలయ భద్రతా సిబ్బంది

వేములవాడ, ఫిబ్రవరి 9: వేములవాడ రాజరాజేశ్వరస్వామి వారి ఆలయంలో ఓ మహిళ మెడలోని పుస్తెలతాడును దొంగిలించడానికి యత్నించిన ఓ వ్యక్తిని భక్తులు పట్టుకున్నారు. శుక్రవారం ఉదయం ఆలయ క్యూలైన్లో ఒక భక్తురాలి మెడలోంచి పుస్తెలతాడును అపహరించేందుకు యత్నించగా గుర్తించిన భక్తులు సదరు వ్యక్తిని పట్టుకుని చితకబాది ఆలయ భద్రతా సిబ్బందికి అప్పగించారు. ఈ సందర్భంగా సదరు దొంగను విచారించిన క్రమంలో అంతకుముందు సదరు దొంగ మరో యాత్రికుడి వద్దనుంచి 5,000 రూపాయలను దొంగిలించినట్లు గుర్తించారు. 5,000 రూపాయలను భూపాల్‌పల్లి మండలానికి చెందిన సంతోష్ అనే భక్తుడి వద్ద దొంగలించినట్లు గుర్తించి ఆ సొమ్మును ఆలయ భద్రతా సిబ్బంది అతనికి తిరిగి అందజేశారు. దొంగతనానికి పాల్పడిన వ్యక్తి కరీంనగర్ సమీపంలోని చింతకుంటగా గుర్తించామన్నారు. అనంతరం పట్టణ పోలీసులకు అప్పగించామని ఆలయ ఎస్పీఎఫ్ సిబ్బంది తెలిపారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

శంకరపట్నం, ఫిబ్రవరి 9: మండలంలోని మొలంగూర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట శివకుమారి అనే మహిళ ఒంటిపై పెట్రోల్ పోసుకొని శుక్రవారం ఆత్మహత్యాయత్నం చేసింది. ఈ సందర్భంగా బాధితురాలు మాట్లాడుతూ ఇంటి నిర్మాణానికి పర్మిషన్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఇల్లు పర్మిషన్ ఇవ్వకుండా పంచాయతీ కార్యదర్శి మమత వేధిస్తోందని ఆరోపించారు. ఈ విషయంపై ఎంపీడీవో శ్రీవాణిని వివరణ కోరగా ఇంటి నిర్మాణానికి సంబంధించి సరైన ధ్రువపత్రాలు లేనందున పర్మిషన్ ఇవ్వలేదని తెలిపారు.

పెళ్లి కావడం లేదని యువకుడి ఆత్మహత్య



రాంచందర్ (ఫైల్)

గన్నేరువరం, ఫిబ్రవరి 9: మండలంలోని గునుకుల కొండాపూర్ గ్రామాని కి చెందిన కొర్వి రాంచందర్(36) అనే యువకుడు పెళ్లికావడం లేదనే మనస్తాపంతో గురువారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొర్వి రాంచందర్ తనకు సరైన జీవనోపాధి లేకపోవడంతో పెళ్లి చేసుకోలేదు. సంవత్సరం క్రితం కరీంనగర్ ఫ్యామిలీ కోర్టులో అటెండర్‌గా ఉద్యోగం రావడంతో విధులు నిర్వహిస్తున్నాడు. ఉద్యోగం చేస్తున్నా తనకు పెళ్లి కుదరడం లేదని రెండు నెలలుగా విధులకు వెళ్లకుండా మనస్తాపానికి గురై గురువారం రాత్రి తన ఇంటిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తన కొడుకు తరచూ పెళ్లికావడం లేదని బాధపడుతుండే వాడని దీంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుడి తల్లి కొర్వి సుగుణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ నరసింహారావు తెలిపారు.

బావిలో దూకి వ్యక్తి ..

శంకరపట్నం, ఫిబ్రవరి 9: మండలంలోని కరీంపేట గ్రామానికి చెందిన మహ్మద్‌గౌస్ (32) అనే యువకుడు గురువారం బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శుక్రవారం ఉదయం మృతదేహాన్ని బావిలో నుంచి వెలికి తీశారు. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బెల్లంపల్లికి చెందిన గౌస్ శంకరపట్నం మండలం కరీంపేటకు చెందిన కరిష్మాను వివాహం చేసుకొని కరీంపేటలోనే కూలీ పనులు చేసుకుంటూ భార్యా పిల్లలతో జీవనాన్ని కొనసాగిస్తున్నారు. కొన్ని సంవత్సరాల నుంచి తాగుడుకు బానిసై కూలీ డబ్బులు తాగుడికే ఖర్చు చేసేవాడు. కుటుంబ బాధ్యతలు పట్టించుకునే వాడు కాదు. గురువారం మృతుడు గౌస్ తన భార్యతో అమ్మమ్మ, తాత దగ్గరికి వెళ్తున్నానని చెప్పి కరీంపేట గ్రామ శివారులో గల వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య కరిష్మా, ఇద్దరు అమ్మాయిలు, ఒక అబ్బాయి ఉన్నారు. మృతుడి భార్య కరిష్మా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మారెడ్డి తెలిపారు. దహన సంస్కారాలకు కూడా డబ్బులు లేకపోవడంతో గ్రామంలోని యువకులు చందాలు వేసి అంత్యక్రియలు నిర్వహించారు.

అట్రాసిటీ కేసుపై డీఎస్పీ విచారణ



విచారణ జరుపుతున్న డీఎస్పీ ఉదయ్‌రెడ్డి

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 9: మండల కేంద్రంలో ఇటీవల నమోదైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుపై సిరిసిల్ల డీఎస్పీ ఉదయ్‌రెడ్డి శుక్రవారం విచారణ చేపట్టారు. మండల కేంద్రంలోని డబుల్ బెడ్‌రూం ఇళ్ల సముదాయం ఖాళీ స్థలంలో గొల్లపల్లికి చెందిన దాసరి కృష్ణంరాజు టీ కొట్టు నడుపుకుంటు కుటుంబాన్ని పోషిస్తున్నాడు. టీ కొట్టు చుట్టు రేకులు అమర్చుకోవడం కోసం బండ రాళ్లు పేర్చుతుండగా మండల కేంద్రానికి చెందిన సందుపట్ల రాంరెడ్డి, సందుపట్ల రాజిరెడ్డి, సందుపట్ల సత్తవ్వ, సందుపట్ల లక్ష్మారెడ్డి, సందుపట్ల పద్మారెడ్డి, మోగి ఆగయ్య ఖాళీ స్థలం తమదని పేర్కొంటూ ఇటీవల కులం పేరుతో దూషిస్తూ చంపుతామని బెదిరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు అట్రాసిటీ కేసు నమోదు చేశారు. సిరిసిల్ల డీఎస్పీ ఉదయ్‌రెడ్డి ఘటన స్థలంలో ఇరువర్గాలను విచారించారు. వారి వాంగ్మూలాన్ని నమోదు చేశారు. నిజనిర్ధారణ చేసి చర్యలు తీసుకుంటామని డీఎస్పీ ఉదయ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన వెంట ఎల్లారెడ్డిపేట రూరల్ సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్ఐ రమాకాంత్ ఉన్నారు.

రేపు గ్రూప్స్ పరీక్షలపై ఉచిత అవగాహన సదస్సు

సుభాష్‌నగర్, ఫిబ్రవరి 9: హైదరాబాద్‌కు చెందిన విష్ణు ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 11న గ్రూప్స్ పరీక్షలపై ఉచిత అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు వివరాలను తెలియజేశారు. స్థానిక టీఎన్‌జీవో ఫంక్షన్ హాలులో ఉదయం 10 గంటలకు తెలంగాణ గ్రూపు-1 ఆఫీసర్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి నూతనకంటి వెంకట్, విన్నర్ పబ్లికేషన్ డైరెక్టర్ ప్రసన్న హరికృష్ణ, విష్ణు ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ విష్ణువర్ధన్, జిల్లా ట్రెజరీ అధికారి ఎన్ నవీన్‌కుమార్ పాల్గొని పరీక్షల తీరు ప్రక్రియను పూర్తిస్థాయిలో వివరిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

పరీక్ష ఫలితాలు విడుదల

గణేశ్‌నగర్, ఫిబ్రవరి 9: ఎస్‌యూ పరిధిలోని డిగ్రీ డిజైన్ టెక్నాలజీ, హానర్స్ మొదటి సెమిస్టర్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు ఎస్‌యూ పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ ఎస్‌వి శ్రీరంగప్రసాద్ తెలిపారు. ఫలితాలను www.Satavahana.ac.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామని తెలిపారు.

బీజేపీ శ్రేణుల 'బస్తీబాట'

మంథని, ఫిబ్రవరి 9: బీజేపీ పార్టీ పిలుపు మేరకు ఆపార్టీ శ్రేణులు పట్టణంలోని వార్డుల్లో బస్తీబాట కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. స్థానిక పోచమ్మవాడలో ఈకార్యక్రమాన్ని ప్రారంభించిన వారు అనంతరం వివిధ వార్డుల్లో పర్యటించి కేంద్ర నరేంద్రమోదీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, నిధులు మంజూరు పై ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో బీజేపీ నేతలు బూడిద తిరుపతి, బోగోజు శ్రీనివాస్, నాంపెల్లి రమేష్, సత్యప్రకాష్‌లు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలను సద్వినియోగం చేసుకోవాలి

రామగిరి, ఫిబ్రవరి 9: ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య అందుబాటులో ఉంటుందని, మంథని బాలికల ప్రిన్సిపాల్ సయ్యద్‌సలీం అన్నారు. శుక్రవారం మండలంలోని బేగంపేట్ గ్రామంలోని జెడ్‌పీహెచ్‌ఎస్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలతో సమావేశం అయ్యారు. స్థానికంగా ఉండే ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఎంచుకొని ఇంటర్లో చేరితే ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని పేర్కొన్నారు. ఉచిత విద్యాతో పాటు ఉపకార వేతనాలు, అకాడమీ పుస్తకాలు అందివ్వడం జరుగుతుందన్నారు. ఉన్నత విద్యావంతులైన అధ్యాపకులు ప్రభుత్వ కళాశాల్లోనే ఉంటారనే విషయాన్ని తల్లిదండ్రులు గుర్తించాల్సిందిగా సూచించారు. ప్రధానోపాధ్యాయురాలు హైమవతి, మేరీ, అధ్యాపకులు ఝాన్సీ, బొల్లవరం శ్రీధర్‌రావు, తిరుమల్, ఎల్‌ఆర్‌కేరెడ్డి, శ్రీదేవి పాల్గొన్నారు.

దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు

కళ్యాణ్‌నగర్, ఫిబ్రవరి 9: మాగమాసం సందర్భంగా గోదావరిఖని పవర్‌హౌస్ కాలనీలోని దుర్గాదేవి ఆలయంలో బీజేపీ నాయకురాలు సోమారపు లావణ్య ఆధ్వర్యంలో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 12న అష్ట కోటి లలిత సహస్రనామ పారాయణం, లలిత సహస్ర నామ అఖండ పారాయణం నిర్వహించనున్నట్టు, 13న అభిషేకం, కుంకుమార్చన నిర్వహిచనున్నట్టు తెలిపారు.

పేద విద్యార్థులకు చేయూత

సుల్తానాబాద్, ఫిబ్రవరి 9: సుల్తానాబాద్ ప్రభుత్వ బాలికల, బాలుర ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం పదో తరగతి విద్యార్థులకు శ్రీవాణి విద్యా సంస్థల డైరక్టర్ రేకులపల్లి సుష్మశశాంక పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు,స్కేల్స్, పెన్సిల్స్, హాల్ టికెట్టు కవర్లు తదతర పరీక్షా కిట్లను అందించారు. లయన్స్‌క్లబ్ జిల్లా గవర్నర్ డాక్టర్ విజయ, క్లబ్ ప్రతినిదులు జైపాల్‌రెడ్డి, సత్యనారాయణ, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల హెచ్‌ఎంలు శారద, దివాకర్, శ్రీవాణి కళాశాలల ప్రిన్సిపాల్స్ బండారి కమలాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు : సీఐ

పెద్దపల్లి రూరల్, ఫిబ్రవరి 9: వలస కార్మికులను ఎవరైనా వేధింపులకు గురిచేస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని పెద్దపల్లి సీఐ కృష్ణ హెచ్చరించారు. శుక్రవారం పెద్దపల్లి మండలంలోని రంగాపూర్ ఇటుకబట్టీల వద్ద బసంత్‌నగర్ ఎస్ఐ వెంకటేశ్ ఆధ్వర్యంలో వలస కార్మికులపై అవగాహన కార్యక్రమంలో సీఐ మాట్లాడుతు కార్మికుల గురించి యజమానులు పట్టించుకోవాలని, వారికి ఎలాంటి లోటురాకుండా చూసుకోవాలని సూచించారు. కార్మికులతో మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బంది సమస్య వచ్చిన వెంటనే 100కు డయల్ చేయాలన్నారు. తెలియని వ్యక్తుల వస్తే వారితో చనువుగా ఉండోద్దని అన్నారు. మాజీ సర్పంచ్ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

రామయ్యపల్లిలో కళాబృందం ప్రదర్శన

రామగిరి, ఫిబ్రవరి 9: మండలంలోని రామయ్యపల్లి గ్రామంలో రామగుండం పోలీసు కమీషనరేట్ కళాబృందం అవగాహన ప్రదర్శన శుక్రవారం చేపట్టారు. సమాజంలో జరిగే సాంఘీక దురాచారాలు,సైబర్ నేరాలు, షీటీమ్స్, రోడ్డు ప్రమాదాల నివారణ, బాల్యవివాహలు, మూఢనమ్మకాలు, హత్యలు, ఆత్మహత్యలు, లైంగిక వేదింపులు, సమాజాన్ని పట్టిపీడించే నేరాల పై ఆరికట్టేందుకు తీసుకొవాల్సిన జాగ్రత్తలపై కళాబృందం అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ ఆరెల్లిదేవక్క, మంథని సీఐ రాజు, రామగిరి ఎస్ఐ రవీప్రసాద్‌లు, పోలీసులు, గ్రామస్తులు పాల్గోన్నారు.

పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవం

జ్యోతినగర్, ఫిబ్రవరి 9: పిఆర్‌టియు టిఎస్ సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని యూనియన్ ఉపాద్యాయులు శుక్రవారం ఎన్టీపీసీ టిటిఎస్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పతకావిష్కరణ చేశారు. రామగుండం మండల శాఖ అధ్యక్షులు రాపోలు జనార్ధన్ రావు కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి రఘు, సతీష్‌బాబు, వెంకటలక్ష్మి, రవి, రామన్న, శ్రీనివాస్, ప్రేమ్‌కుమార్, గోపికృష్ణ, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బిరుదు రాజమల్లు కుటుంబానికి పరామర్శ

సుల్తానాబాద్, ఫిబ్రవరి 9: ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు కుటుంబాన్ని శుక్రవారం పలువురు పరామర్శించి తమ సాను భూతిని తెలిపారు. సీపీఐ నాయకులు, మాజీ శాసనసభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి, కలవేని శంకర్, కడారి సునిల్, సదానందం, బీజేపీ జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునిల్ రెడ్డి, కూకట్ల నాగరాజు, గజబీంకార్ పవన్, రాసూరి ప్రవీణ్, బీఆర్‌ఎస్ నాయకులు గొట్టం మహేష్, వెంకన్నపటేల్, పెద్దపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎల్ రాజయ్య, శ్రీగిరి శ్రీనివాస్, గనేష్, శంకర్, వివిద పార్టీలకు చెందిన నాయకులు తదిత రులు ఉన్నారు.

ఆన్‌లైన్ నమోదులో తప్పులు లేకుండా చూడాలి


గౌరెడ్డిపేటలో నమోదును పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో శ్రీనివాస్


పత్తిపాకలో నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న తహసీల్దార్ రజిత

పెద్దపల్లి రూరల్ , ఫిబ్రవరి 9 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న 6 గ్యారంటీ పథకాల కోసం ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరించిందని మహలక్ష్మీ పథకం కింద రూ.500 గ్యాస్ సిలిండర్ కై ప్రజల వివరాలు తప్పుల లేకుండా యాప్ లో నమోదు చేయాలని జడ్పీ సీఈవో శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని గౌరెడ్డిపేట గ్రామంలో యాప్ ద్వారా పంచాయితి సెక్రటరి ప్రకాష్, సిబ్బంది ఇంటింటా తిరుగుతూ నమోదు చేస్తున్న పరిస్థితిని జడ్పీ సీఈవో శ్రీనివాస్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ఇంటింటా తిరుగుతూ ఎలాంటి తప్పులు లేకుండా క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని సూచించారు. వారి వెంట ఎంపీడీవో రాజు, ఎంపీవో సుదర్శన్ ఉన్నారు. అలాగే తుర్కలమద్దికుంట గ్రామంలో నిర్వహించిన నమోదు ప్రక్రియను అధికారులతో పాటు వైస్ ఎంపీపీ ముత్యాల రాజయ్య పరిశీలించారు.

ధర్మారం, ఫిబ్రవరి9: మహాలక్ష్మి పథకంలో ఐదు వందలకే గ్యాస్ సిలిండర్ కోసం ప్రజాపాలనలో సమర్పించిన దరఖాస్తులను శుక్రవారం ధర్మారం మండలంలో అన్ని గ్రామాల్లో దరఖాస్తులను క్షేత్ర స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు పరిశీలించారు. మహిళలు సమర్పించిన దరఖాస్తుల్లో గ్యాస్ ఎజెన్సీ పేరు, కనెక్షన్‌దారు పేరు, నంబర్, ఇంటి నంబరులు సరిగా నమోదు చేయని వాటికి సంబందించి శుక్రవారం వారి వారీ ఇంటికి వెళ్లి అధికారులు సమగ్రంగా నమోదు చేశారు. దరఖాస్తులు చేసుకున్న ప్రతి మహిళకు రూ. ఐదు వందలకే సబ్సిడిపై గ్యాస్ సిలిండర్ పంపిణీ ప్రక్రియ జరగాలని ప్రభుత్వ ఆదేశాలతో అధికారులు దరఖాస్తులను పరిశీలించి పూర్తి డేటాను నమోదు చేశారు. ఈ నమోదు కార్యక్రమాన్ని తహసీల్దార్ ఏ. రజిత, ఎంపీడీవో బీ.జయశీల పర్యవేక్షించారు. పూర్తి చేసిన డేటాను నివేధించనున్నట్టు వారు తెలిపారు.

కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి 9: మండలంలోని 24గ్రామపంచాయతీల పరిధిలో ప్రభుత్వం రూ.500లకే గ్యాస్ సిలీండర్ ఇస్తున్నట్టు ప్రకటించడం పట్ల గ్రామ గ్రామాన సర్వే నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం మండలంలోని అంకంపల్లెలో సర్వే జరుగుతుండగా తహసిల్దార్ జాహెద్‌పాషా సర్వే చేస్తున్న వారితో ఇంటింటా తిరిగారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారి ఇంటింటికి వెళ్లి ఆన్‌లైన్ నమోదు చేశారు. ఈ నమోదు ప్రక్రియ వేగవంతం జరుగాలని సర్వే చేస్తున్న వారికి తహసిల్దార్ సూచించారు.

పీవీకి భారత రత్న ఇవ్వడంపై సంబరాలు

కళ్యాణ్‌నగర్, ఫిబ్రవరి 9: భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇవ్వడాన్ని హర్షిస్తూ శుక్రవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బీజేపీ నాయకులు క్యాతం వెంకటరమణ ఆధ్వర్యంలో మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అనేక నూతన ఆర్థిక సంస్కరణలు తీసుకువచ్చి బహుముఖప్రజ్ఞాశాలి పీవీ నరసింహారావు అని కొనియాడారు. పీవీ నరసింహారావు కాంగ్రెస్ పార్టీ నుంచి ప్రధానిగా పని చేసినప్పటికీ ప్రధాని నరేంద్ర మోదీ ఆయన సేవలను గుర్తించి భారత రత్న ప్రకటించడం దేశానికే గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పెద్దపల్లి రవీందర్, సుల్వ లక్ష్మీనర్సయ్య, మహవాది రామన్న, గుండబోయిన లక్ష్మణ్, జక్కుల నరహరి, చంద్రశేఖర్, సరిశెట్టి మల్లేషం, రమేష్, సాగర్, రామకృష్ణ, శ్రావణ్ పాల్గొన్నారు.

ఓదెల, ఫిబ్రవరి 9: దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న అవార్డు రావడంపై శుక్రవారం కొలనూర్‌లో కాంగ్రెస్ నాయకు లు స్వీట్లు పంపిణీ చేశారు. గత పాలకులు రాజకీయ ద్వేషంతో పీవీని మరిచి పాలించారని, ఇప్పటికైనా గుర్తించి భారతరత్న అవార్డు అందించి నందుకు హర్షం వ్యక్తం చేశారు. 10 ఏళ్ల పాలించిన కేసీఆర్ 80 వేల పుస్తకాలు చదివిన అజ్ఞానిగా మిగిలారని, ఏనాడూ ఉద్యమకారుల ఉసెత్తలే దని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య, కర్రే లక్ష్మారెడ్డి, పెద్దిరెడ్డి, రాజిరెడ్డి, భగవాన్‌రెడ్డి, కర్కమోహన్ రెడ్డి, బండారి చంద్రయ్య,జంగ కొమురయ్య, గడ్డం బన్నీ తదితరులు పాల్గొన్నారు.

లారీ డ్రైవర్ మృతిపై ఆందోళన

సుల్తానాబాద్, ఫిబ్రవరి 9: సుల్తానాబాద్ మండలంలోని రేగడిమద్దికుంటకు చెందిన నోముల ప్రకాష్‌రెడ్డి(36) స్థానిక ఒక రైస్‌మిల్లులో లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. శుక్రవారం ప్రకాష్‌రెడ్డికి చాతిలో నొప్పి రావడంతో సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఆసుపత్రి సిబ్బంది అతడిని కరీంనగర్ ఆసుపత్రికి తరలించాలని సూచించారు. తరలించే ప్రయత్నంలో అతను మృతిచెందాడు. దీంతో డాక్టర్ల నిర్లక్ష్యం వల్లనే ప్రకాష్‌రెడ్డి మృతిచెందారని తోటి లారీ డ్రైవర్లు, కుటుంబ సభ్యులు ఆరోపించారు. కాగా ప్రకాష్‌రెడ్డి గుండెపోటుతో మరణించాడని, తాము వెంటనే కరీంనగర్ తరలించాలని సూచించామని కానీ అలస్యం కావడంతో అతను మరణించాడని, ఇందులో తమ నిర్లక్ష్యం ఏమీ లేదని డాక్టర్లు వివరణ ఇచ్చారు. అనుపత్రికి ఎస్ఐ వినీత కళాదర్‌రెడ్డి, పోలీసులు వచ్చి ప్రకాష్‌రెడ్డి మృతిపై విచారణ జరుపుతామని, అనంతరం కేసు నమోదు చేస్తామని తెలిపారు.

'ఇంటింటా గ్యాస్ కనెక్షన్లను అడ్డుకోవడం సరికాదు'

గోదావరిఖని, ఫిబ్రవరి 9: కరీంనగర్, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల్లో రూ.42కోట్లతో ఇంటింటా గ్యాస్ కనెక్షన్ ఏర్పాటును రామగుండం కార్పొరేషన్ మేయర్, ఐఓసీఎల్ మేనేజర్ అడ్డుకోవడం సరైంది కాదని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకుడు కాసిపేట లింగయ్య ఆరోపించారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాకినాడ గ్యాస్ బేసిన్ నుంచి వస్తున్న గ్యాస్‌పైప్ ద్వారా ఆర్‌ఎఫ్‌సీఎల్ ప్రాజెక్టు నుంచి ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఇంటింటా గ్యాస్ సరఫరా చేయడానికి రెండు సంవత్సరాల క్రితం ప్రధాని నరేంద్ర మోదీ రూ.42కోట్లు కేటాయించారని, దీనికి ఐఓసీఎల్ టెండర్ దక్కించుకున్నదని, కానీ గ్యాస్ కనెక్షన్ కోసం రూ.600 వసూలు చేస్తున్నారని, ఇది సరికాదన్నారు. లేయింగ్ పైప్‌లైన్ ఉచితంగా చేయాల్సి ఉండగా అలా కాకుండా రూ.600 వసూలు చేస్తున్నారని, దీని కోసం ఒక్కొక్క ఇంటికి ప్రభుత్వమే రూ.3వేలు ఇస్తుందన్నారు. ఇప్పటి వరకు 2వేల కనెక్షన్లు గోదావరిఖని మార్కండేయకాలనీలో ఇచ్చారని, దీనికి కార్పొరేషన్ అనుమతి కూడా లభించిందన్నారు. ఇప్పుడు మేయర్ కనెక్షన్లు నిలిపివేయాలంటూ ఆదేశాలు జారీ చేశారని, దీనికి తోడు ఐఓసీఎల్ జనరల్ మేనేజర్ కూడా వత్తాసు పలుకుతున్నారన్నారు.

దీనిపై పార్టీలకతీతంగా కార్పొరేటర్లు పోరాటానికి కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి, పెట్రోలియంశాఖ దృష్టికి తీసుకెళ్లనున్నట్టు, అందరికి గ్యాస్ పైప్‌లైన్ ఉచితంగా ఇచ్చే విధంగా స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ కృషి చేయాలన్నారు.

'గృహజ్యోతి' అమలుకు చర్యలు

ఓదెల, ఫిబ్రవరి 9 : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గృహజ్యోతి పథకం అమలుకు మండలంలో సిబ్బంది వివరాలను సేకరిస్తున్నారు. 200యూనిట్ల విద్యుత్ మాఫీ కోసం ఓదెలలో ఇంటింటికి తిరుగుతూ మీటర్లను స్కానింగ్ చేసి వినియోగదారుల ఆధార్, రేషన్, ఈజీఎస్ జాబ్‌కార్డు, సెల్ నెంబర్లు, ప్రజాపాలనలో అందించిన దరఖాస్తుల నెంబర్లతోపాటు వివరాలను సేకరిస్తున్నారు. కార్యక్రమంలో లైన్‌మెన్లు రాజయ్య, చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌లకు సన్మానం

పాలకుర్తి, ఫిబ్రవరి 9: మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం మాజీ సర్పంచ్‌లను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వ్యాళ్ల అనసూర్య, జడ్పీటీసీ కందుల సంధ్యారాణి, వైస్‌ఎంపీపీ ఎర్రం స్వామి, ఎంపీవో షబ్బీర్ పాషా, ఐకేపీ ఏపీఎం సదానందం, మండలంలోని పలు గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఖని ఎన్‌సీసీ కేడెట్‌కు అభినందన


రిజియాన్‌కు మెమొంటో అందజేస్తున్న కమాండింగ్ ఆఫీసర్

కోల్‌సిటీటౌన్, ఫిబ్రవరి 9: ఇటీవల ఢిల్లీలో జరిగిన 75వ గణతంత్ర దినోత్సవంలో పాల్గొన్న గోదావరిఖని సెక్రెడ్ హార్ట్ హైస్కూల్‌కు చెందిన ఎన్‌సీసీ కెడెట్ ఎస్‌.కే రిజియాన్, ఎన్‌సీసీ ఫస్ట్ ఆఫీసర్ జ్యోత్స్నలను శుక్రవారం కరీంనగర్‌లోని 9వ బెటాలియన్ కార్యాలయంలో సత్కరించారు. ఈ సందర్భంగా 9వ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ డానియేల్ లాడ్డమ్, ఆడమ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ ఆర్. జైస్వాల్, సుబేదార్, మేజర్ సాగర్ సింగ్‌ల చేతుల మీదుగా కెడెట్ రిజియాన్‌కు, ఎన్‌సీసీ ఫస్ట్ ఆఫీసర్ జ్యోత్స్నలు మెమోంటోను అందుకున్నారు. కాగా పాఠశాలకు చెందిన విద్యార్థి ఎస్‌.కె రిజియాన్ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని ప్రతిభ కనపర్చడం పట్ల పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్ అభినందించారు.

గర్రెపల్లి పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు

సుల్తానాబాద్, ఫిబ్రవరి 9: మండలంలోని గర్రెపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులకు శుక్రవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. గర్రెపల్లి ప్రభుత్వ ప్రాదమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు ముఖ్యంగా బాలికలకు రక్త పరీక్షలు నిర్వహించి రక్తహీనత కలిగిన వారికి ఐరన్ మాత్రలతో పాటు ఇతర మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శిరీషా తదితరులు పాల్గొన్నారు.

చిన్నబొంకూరులో సీసీ కెమెరా చోరీ

సుల్తానాబాద్, ఫిబ్రవరి 9: మండలంలోని చిన్నబొంకూరు గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలలో ఒక కెమెరాను గుర్తు తెలియని వారు ఎత్తుకెళ్లారని గ్రామ తాజా మాజీ సర్పంచ్ అర్నకొండ రాజు తెలిపారు. పోలీసుల అబ్యర్థన మేరకు తాను గోదావరిఖనిలో పోలీస్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న సదానందంతో పన్నెండు వేల రూపాయల విలువ గల సీసీ కెమెరా అంగడి జరిగే చోట ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. శుక్రవారం ఉయదం ఏడు గంటల ప్రాంతంలో దాన్ని ఎవరో ఎత్తుకెళ్లారని తెలిపారు.ఈ మేరకు పోలీసులకు సమాచారం అందించామన్నారు.

ఎమ్మెల్సీని కలిసిన మాజీ సర్పంచ్

కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి 9: మండలంలోని తారుపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భైరం రమేష్ శుక్రవారం ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసినట్టు తెలిపారు. ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ అమ్మమ్మ గ్రామం మండలంలోని తారుపల్లి కావడండంతో వెంకట్‌కు గ్రామస్థులతో సత్సంబంధాలు ఉన్నాయి. దీంతో గ్రామానికి చెందిన పలువురు ఎమ్మెల్సీగా ఎంపికైన బల్మూరు వెంకట్‌ను మర్యాదపూర్వకంగా కలుస్తున్నారు. మాజీ సర్పంచ్ భైరం రమేష్ బల్మూరు వెంకట్‌ను కలిసి సన్మానించి గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు.

హెల్మట్ ధరించి వాహనాలు నడపాలి

ధర్మారం,ఫబ్రవరి9: రోడ్డుపై వెళ్తున్న వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్‌ను ధరించాలని ధర్మారం ఎస్సై 2 ఎస్. అశ్విని సూచించారు. శుక్రవారం ధర్మారం మండలం కొత్తపల్లి గ్రామంలో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా వాహనదారులకు, ప్రజలకు ప్రమాదాల నివారణపై ఆమె అవగాహన కల్పించారు. కారు నడుపుతున్న వారు కూడ సీట్ బెల్టును ఉపయోగించాలని చెప్పారు. రోడ్డుపై వెళ్లేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఆమె సూచించారు. అవగాహన కార్యక్రమంలో ఏఎస్సై సాబీర్, కానిస్టేబుల్ సతీష్, సుధాకర్ తదితరులు ఉన్నారు.

సమ్మక్క సారలమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరణ

పెద్దపల్లి రూరల్, ఫిబ్రవరి 9: మండలంలోని తుర్కలమద్దికుంట గ్రామంలో నిర్వహించనున్న శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర పోస్టర్‌ను వైస్ ఎంపీపీ ముత్యాల రాజయ్య, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తంగెళ్ల జయప్రద-సంజీవరెడ్డి, ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు తిరుపతి, లక్ష్మీనర్సయ్య, స్వామి, కనకట్ల హనుమంతు, దాడి రాజయ్య, చెల్లోజు రాజేశం, ముత్యాల చంద్రయ్య, ముత్యాల తిరుపతి, కనకట్ల స్వామి, రాచకొండ శ్రీనివాస్, సంపత్‌రెడ్డి, కలవేన ఐలయ్య, ముక్కెర లక్ష్మయ్య, అక్కెపల్లి స్వామి, కొండ భూమయ్య, మామిడి లక్ష్మయ్య, మొండయ్య, శంకర్, ఆవుల మల్లయ్య, పిడుగు రవి, కలవేన వీరయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు. హన్మంతునిపేట గ్రామంలో నిర్వహించే జాతర పోస్టర్‌ను చైర్మన్ సుధాకర్‌రావు కలిసి మాజీ సర్పంచ్‌లు ఆవిష్కరించారు.

మీర్జంపేట సమ్మక్క జాతరకు ముమ్మర ఏర్పాట్లు

కాల్వశ్రీరాంపూర్, ఫిబ్రవరి 9: మండలంలోని మీర్జంపేట సమ్మక్క జాతరకు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నామని జాతర కమిటీ చైర్మన్ ఉయ్యాల అశోక్ తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమయంలో జాతర వైస్‌చైర్మన్ మూల రాజు, కోశాధికారి కొక్కెర్ల రాయమల్లు, సభ్యులు ఉయ్యాల నరేష్, ఉయ్యాల రాజ్, తిప్పని తిరుపతి, పుల్లూరు సదయ్య పాల్గొన్నారు.

ప్రధాని మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యం

పెద్దపల్లి రూరల్, ఫిబ్రవరి 9: దేశాబివృద్ధి ప్రధాని మోదీతోనే సాధ్యమని బీజేపీ మండల అధ్యక్షులు మేకల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని పెద్దబొంకూరులో శుక్రవారం మండల పార్టీ అధ్యక్షులు మేకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో 10 ఏళ్లలో మోదీ ప్రవేశపెట్టిన పథకాలపై అవగాహన కల్పించారు. మోదీ పథకాలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయని, పథకాలపై ఇంటింటా ప్రచారం చేస్తూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయాలని ప్రజలను కోరారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ట్రినిటి విద్యార్థులు


విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

పెద్దపల్లి కల్చరల్, ఫిబ్రవరి 9: భద్రాది జిల్లాలోని కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో ఈనెల 9వ తేదీ శనివారం జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ట్రినిటి ప్రైమరీ పాఠశాల విద్యార్థులు ఐదుగురు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను శుక్రవారం పాఠశాల ప్రిన్సిపాల్ కుమార్, పీఈటీ షఫీ ఉపాధ్యాయ బృందం అభినందించారు.

కాంగ్రెస్‌లో చేరిన మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు

పాలకుర్తి, ఫిబ్రవరి 9: మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, బీఆర్‌ఎస్ నాయకుడు మల్లెత్తుల శ్రీనివాస్ కాంగ్రెస్‌లో చేరారు. శుక్రవారం హైదరాబాద్‌లో రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. శ్రీనివాస్‌కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి స్వాగతించారు. కార్యక్రమంలో డీసీసీ ప్రధానకార్యదర్శి సూర సమ్మయ్య, పుట్నూర్ ఎంపీటీసీ గంగాధరి రమేష్ గౌడ్, పాలకుర్తి మాజీ ఎంపీటీసీ దేవనందుల రాజమొగిళి, తలారి శంకర్ తదితరులున్నారు.

రేషన్ డీలర్ సంఘంలో విభేదాలు

- విజిలెన్స్ అధికారులకు సమాచారం ఇచ్చిన డీలర్?

కోల్‌సిటీ, ఫిబ్రవరి 9: గోదావరిఖని రేషన్ డీలర్ల సంఘంలో విభేదాలు తారాస్థాయికి చేరాయి. ఇటీవల సంఘంలో రెండు గ్రూపులుగా రచ్చకెక్కారు. ఈనెల 3న గోదావరిఖనిలో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు రేషన్ షాపుల తనిఖీకి రాగా గాంధీనగర్‌కు చెందిన ఓ డీలర్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతో కలిసి వాహనంలో తిరుగుతూ రేషన్ షాపుల వద్దకు వెళ్లి కావాలని దుకాణాల్లో తనిఖీ చేయించారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో కొంత మంది డీలర్లు అధికారులు వచ్చారనే సమాచారంతో షాపులను మూసివేసి వెళ్లిపోయారు. దీంతో గోదావరిఖని రేషన్ డీలర్ల మధ్య విభేదాలు రచ్చకెక్కాయి. దీనిపై రెండు గ్రూపులు నువ్వా నేనా అనే విధంగా తయారయ్యాయి. ఇటీవల ఒక డీలర్ రేషన్ షాపులో వినియోగదారులకు బియ్యం పంపిణీ చేయకుండా 36క్వింటాళ్ల బియ్యాన్ని బయటకు అమ్ముకోవడంతో సివిల్ సప్లై అధికారులు పట్టుకున్నారు.



ఓసీపీ-1ను సందర్శించిన డైరెక్టర్


పనిస్థలాలను పరిశీలిస్తున్న డైరెక్టర్

యైటింక్లయిన్‌కాలనీ, ఫిబ్రవరి 9: ఓసీపీ-1 ప్రాజెక్టును శుక్రవారం సింగరేణి డైరెక్టర్(ఆపరేషన్స్, పా) ఎన్వీకే శ్రీనివాస్ సందర్శించారు. ప్రాజెక్టు కార్యాలయ ఆవరణలో సంబంధిత అధికారులతో ఉత్పత్తి, ఉత్పాదకతలపై సమీక్షించారు. అనంతరం క్వారీలోకి వెళ్ళి పని స్థలాలను పరిశీలించారు. భారీ యంత్రాల పనితీరు, రోజు వారి ఉత్పత్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన ఉత్పత్తి సాధించేందుకు అధికారులకు పలు సూచనలు చేశారు. డైరెక్టర్ వెంట జీఎం సేఫ్టీ గురువయ్య, ఇంచార్జి ఆర్జీ-3 జీఎం రాధాకృష్ణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ వెంకటరమణ, ఇంచార్జి మేనేజర్ కోటయ్య ఉన్నారు.

బొగ్గు రవాణాను సమీక్షించిన ఈడీ కోల్‌మూవ్‌మెంట్

యైటింక్లయిన్‌కాలనీ, ఫిబ్రవరి 9: ఈడీ కోల్‌మూవ్‌మెంట్ జే ఆల్విన్ శుక్రవారం ఓసీపీ-3 సీహెచ్‌పీని సందర్శించారు. సీహెచ్‌పీ ఆఫీస్‌లో సర్వే మ్యాప్ ద్వారా బొగ్గు రవాణాను సమీక్షించారు. అనంతరం సీహెచ్‌పీలో జరుగుతున్న ఆధునికీకరణ పనులను ఆయన పరిశీలించారు. వెంట జీఎం సూర్యనారాయణ, పీవో మధు సూదన్, అధికారులు నరసింహారావు, సదానందం ఉన్నారు.

అలరించిన బొమ్మల కొలువు


బొమ్మల కొలువులో సాంస్కృతిక ప్రదర్శన

యైటింక్లయిన్‌కాలనీ, ఫిబ్రవరి 9: ఆర్జీ-2 ఏరియా లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్‌సీవోఏక్లబ్‌లో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు అలరించింది. తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మికత, పండుగల విశిష్టతలను చాటేలా బొమ్మల కొలువును తీర్చిదిద్దారు. శారద బలరాం, ఆర్జీ-2 లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు మాలతి సూర్యనారాయణ, కళ్యాణి శ్రీనివాస్‌తో పాటు సభ్యులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

- ఏఐటీయూసీ అధ్యక్షుడు సీతారామయ్య



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సీతారామయ్య

యైటింక్లయిన్‌కాలనీ, ఫిబ్రవరి 9: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాల్సిన అవసరం ఉన్నదని ఏఐటీయూసీ అధ్యక్షుడు సీతారామయ్య పేర్కొన్నారు. శుక్రవారం ప్రెస్‌భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్‌డీఏ అధికారంలోకి వచ్చిన ఈపదేళ్లలో ప్రైవేటీకరణ పేరిట అనేక ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టారని అన్నారు. బొగ్గు సంస్థలను వేలం వేయడం, కార్మిక చట్టాలను సవరించడం వంటి చర్యలకు పూనుకున్నట్టు తెలిపారు. తెలంగాణలోని నాలుగు బొగ్గు బ్లాక్‌లను వేలం జాబితాలో చేర్చారని, ఇప్పటికే ఒక్క బ్లాక్‌ను ప్రైవేట్ సంస్థలకు అప్పగించినట్టు సీతారామయ్య అన్నారు. నాలుగు బ్లాక్‌లు సింగరేణికి అప్పగించి ఉంటే సంస్థ భవిష్యత్తు బాగుండేదని, ఉపాధి అవకాశాలు పెరిగేవని అన్నారు. గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి రెండు నెలలు గడుస్తున్నా అధికారికంగా గుర్తింపు పత్రం ఇవ్వడంలో ఆలస్యం చేస్తుండడం సరికాదని అన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 16న దేశవ్యాప్త సమ్మెను సింగరేణిలో విజయవంతం చేయాలని కార్మికులకు సీతారామయ్య పిలుపునిచ్చారు. ఈవిలేకరుల సమావేశంలో యూనియన్ జనరల్ సెక్రెటరీ రాజ్‌కుమార్, నాయకులు వైవీ రావు, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ఎల్ ప్రకాష్, మడ్డి ఎల్లయ్య, రాజారత్నం, జిగురు రవీందర్, బుర్ర తిరుపతి, అన్నారావు పాల్గొన్నారు.


పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తున్న అధికారి

ఓసీపీ-3 బేస్‌వర్క్‌షాప్‌లో మల్టీడిపార్ట్‌మెంటల్ సమావేశం

యైటింక్లయిన్‌కాలనీ, ఫిబ్రవరి 9: ఓసీపీ-3 బేస్‌వర్క్‌షాప్‌లో శుక్రవారం మల్టీడిపార్ట్‌మెంటల్ సమావేశం జరిగింది. మల్టీడిపార్ట్‌ఎంటల్ బృందం సభ్యులు బొగ్గు ఉత్పత్తి, రవానా, 2024-25 ఆర్థిక సంవత్సర లక్ష్యాలు, భారీ యంత్రాల వినియోగం, సంస్థ అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, భవిష్యత్తు ప్రణాళికల వివరాలను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఉద్యోగులకు వివరించారు. ఉత్పత్తి పెరెగుదల, యంత్రాల నిర్వహణ అంశాలపై ఉద్యోగుల సలహాలు తీసుకున్నారు. ఎస్వోటూ జీఎం బచ్చ రవీందర్, ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ జిగురు రవీందర్, పీఓ మధుసూదన్, మల్టీడిపార్ట్‌మెంట్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలి : ఏపీఏ జీఎం


సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఏ జీఎం వెంకటేశ్వర్లు

రామగిరి, ఫిబ్రవరి 9: రక్షణతో ఉత్పత్తిని సాదించాలని ఏపీఏ జీఎం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఏపీఏ డివిజన్ పరిధీలోని ఏఎల్‌పిలో ఏర్పాటు చేసిన మల్టీడిపార్మెంటల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హజరై మాట్లాడారు. భూగర్భగనుల కంటే అధునాతన టెక్నాలజీతో కూడిన యంత్రాలు ఉన్నాయని పేర్కొన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నిర్ధేశించుకున్న 77 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను రక్షణతో సాదించుకొవాలన్నారు. యంత్రాలను పూర్తి స్థాయిలో సద్వినియోగంతో పాటు సమష్టి కృషి చేయాలన్నారు. అందులో భాగంగా సింగరేణ సాధిస్తున్న ప్రగతి, లక్ష్యాలను అధిగమించేందుకు తీసుకునే ప్రణాళికల పై పీ.పీ. టీ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో అధికారులు సీతారామం, భైద్య, శ్రీనివాసులు,వెంకటరమణ, నాగేశ్వర్‌రావు, చంద్రశేఖర్, మారుతీ, జనార్ధన్, గంగాదర్, యూనియన్ నాయకులు ఎంఆర్‌సీ రెడ్డి, కొటరవీందర్‌రెడ్డి, తదితరులు పాల్గోన్నారు.